
RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 305 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 21, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## అశ్లీలత ఉంటే కఠిన చర్యలు

**ఓటీటీ కంటెంట్‌లో అశ్లీలత ఉంటే కఠిన చర్యలు**

**ఎలాంటి చర్యలకైనా వెనకాడేది లేదు: అనురాగ్ ఠాకూర్**



న్యూఢిల్లీ,మార్చి20(ప్రజామంటలు): ఓటీటీ కంటెంట్‌లో క్రియేటివిటీ పేరుతో అశ్లీలత, అసభ్యకర పదజాలం వాడితే చూస్తూ ఊరుకోమని కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ హెచ్చరించారు. ఓటీటీ ప్లాట్‌ఫాంలలోని కొన్ని సినిమాలు, వెబ్ సిరీస్‌లు అసభ్యకరంగా ఉంటున్నాయని

మిగతా... 2లో



# ఇక దేశం కోసం...

## ఇంతకాలం తెలంగాణ కోసం కష్టపడ్డాం

# తెగబడి పోరాడుదాం

**అబ్కీ బార్ కిసాన్ సర్కారు నినాదం ఎత్తుకొన్నాం**

**75 ఏళ్ల స్వాతంత్ర్యంలో అన్నీ సమస్యలే**

**వనరులున్నా భంగపడ్డ భారత దేశం**

**కులాలు,మతాల కుమ్ములాటలతో వెనకబడ్డాం**

**తెలంగాణ అభివృద్ధికి అడుగడుగున్న బిజెపి అడ్డంకులు**

**ఎన్నికల సమయంలో అప్రమత్తంగా ఉంటూ నిలబడ్దాం**

**బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చిన సిఎం కెసిఆర్**

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): ఇంతకాలం తెలంగాణ కోసం కష్టపడ్డాం...ఇక దేశం కోసం మనమంతా కలసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని సిఎం కెసిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మన ఒక్క రాష్ట్రం బాగుంటే సరిపోదు.. దేశం కూడా బాగుండాలని అన్నారు. దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన కాంగ్రెస్.. బీజేపీ పార్టీలకు తెలివి లేదు.. విజన్ లేదు.. సంకల్పం లేదు. అందుకే దేశానికి కొత్త ఎజెండాను నిర్దేశించి.. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసేందుకు భారత రాష్ట్ర సమితిగా మరో ప్రస్థానాన్ని మొదలుపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. 75 ఏండ్ల స్వతంత్రం తర్వాత కూడా కోట్లాది మందికి తాగడానికి నీళు లేవు.. తినడానికి తిండిలేదు..! నదుల నిండా నీళ్లున్నా.. పొలాలకు సాగునీళ్లు రాలేదు. కరెంట్ కష్టాలు తీరలేదు. అన్నీ వనరులూ వసతులూ వుండికూడా భారతదేశం భంగపడుతున్నది. చైనా.. సింగపూర్.. దక్షిణ కొరియా లాంటి దేశాలు అద్భుతమైన ప్రగతిని సాధిస్తుంటే మనం ఇంకా కులాల, మతాల కుమ్ములాటల్లో మునిగి పోయి ముందడుగు వేయలేకపోతున్నం.. అంటూ పార్టీ శ్రేణులకు కెసిఆర్ బహిరంగ లేఖ రాసారు. ఏదైనా పని మొదలు పెడితే.. కడదాకా కాడిదించే అలవాటేలేని ఉక్కు సంకల్పం మనది. అన్నంతినో అటుకులు తినో..ఉపాసం వుండో 14ఏండ్లు పేగులు తెగేదాక కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం..!

అధికారం లేకున్నా ఉద్యమ కాలంలో జెండా భుజాన వేసుకొని.. లాఠీలకు జైళ్లకు వెరవకుండా రేయింబ వళ్లు శ్రమించి పార్టీని కాపాడుకున్న ఘనత కీర్తి గులాబీ

మిగతా... 2లో

## ఫేస్ టూ ఫేస్

# విచారణ

**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణకు కవిత హాజరు**

**పిళ్లయ్‌తో కలిపి కవితను.. ఫేస్ టూ ఫేస్ విచారణ**

**వందకోట్ల లావాదేవీలపైనే ప్రధానంగా ఇడి దృష్టి**

**అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్ నిరాకరణ**

**చట్టంపై గౌరవంతోనే కవిత విచారణకు హాజరు: ఎంపి రంజిత్ రెడ్డి**

న్యూఢిల్లీ,మార్చి20(ప్రజామంటలు): ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణ సాగుతోంది. ఇడి విచారణకు ఎమ్మెల్సీ, కెసిఆర్ కూతురు కవిత సోమవారం ఉదయం హాజరయ్యారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడైన అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను పాలసీలో.. సౌత్ గ్రూప్ పాత్ర ఏంటీ.. ఆ లావాదేవీలు ఎలా జరిగాయి.. ఎవరెవరు ఆ డబ్బులను సమకూర్చారు.. సౌత్ గ్రూపులో మీ పాత్ర ఏంటీ అంటూ ఎమ్మెల్సీ కవితను విచారిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈడీ కస్టడీలో ఉన్న ఆప్ లీడర్ మనీష్





ఢిల్లీ కోర్టు నిరాకరించింది. ఈడీ విచారణకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత హాజరవుతారా లేదా అన్న అనుమానాలు వచ్చినా..చివరకు హాజరయ్యారు. ఈ నెల 20న హాజు కావాలని ఇచ్చిన నోటీసులతో ఆమె హాజరయ్యారు. దీంతో ఆమెను అధికారులు విచారిస్తున్నారు ఈడీ అధికారులు. ప్రధానంగా 100 కోట్ల రూపాయల లావాదేవీల పైనే ప్రశ్నలు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఢిల్లీ లిక్కర్ సిసోడియా, రామచంద్ర పిళ్లయ్ ఇచ్చిన సమాచారంతో పాటు రిమాండ్ రిపోర్టులో వాళ్లిద్దరూ చెప్పిన సమాచారం ఆధారంగా కవితను ప్రశ్నిస్తున్నారు ఈడీ అధికారులు. పిళ్లయ్‌తో కలిపి కవితను.. ఫేస్ టూ ఫేస్ విచారిస్తున్నారు. ఆప్ పార్టీకి ఇచ్చిన డబ్బు విషయంలోనే ప్రధానంగా విచారణ జరుగుతున్నట్లు తెలుస్తుంది. బ్యాంక్ స్టేట్ మెంట్స్, ఇతర

మిగతా... 2లో



## రైతుల పేరిట రాజకీయం చేయొద్దు

**అకాల వర్షాల నష్టాన్ని అంచనా వేస్తున్నాం**

**వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి**

**నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్న పల్లా**

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు):రైతుల పేరిట రాజకీయం చేయొద్దు అని ప్రతిపక్షాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. అకాల వర్షాల వల్ల జరిగిన పంట నష్టాలపై రాజకీయాలు చేయడం తగదన్నారు. వర్షాలపై ప్రభుత్వం నాలుగు రోజుల ముందే ప్రజలను, రైతులను అప్రమత్తం చేస్తుంది. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లాలో పర్యటించామని తెలిపారు. పంట నష్టాన్ని అంచనా వేయాలని అధికారులకు చెప్పామని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనం కోసం చేసే దీక్షలను రైతులు గమనిస్తారు. ఈ ప్రభుత్వం

మిగతా... 2లో

## దెబ్బతిన్న రైతులకు

# భరోసా ఇవ్వండి

**అధికారులతో కలసి పంటపొలాలు పరిశీలించండి**

**ప్రభుత్వ కార్యక్రమాలను వేగంగా అమలు చేయండి**

**మోడీ అప్రజాస్వామిక చర్యలను ప్రజలతో చర్చించండి**

**పార్టీ శ్రేణులతో కెటిఆర్ టెలి కాన్ఫరెన్స్**



హైదరాబాద్మార్చి20(ప్రజామంటలు): అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులకు భరోసా ఇవ్వాలని, అధికారులతో కలసి నష్టపోయిన పంట పొలాలను పరిశాలించాలని బిఆర్ఎస్ నేతలకు, శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కెటిఆర్ పిలుపునిచ్చారు. వ్యవసాయ క్షేత్రాలను రైతులను వ్యవసాయాధికారులు, ప్రజాప్రతినిధులతో పరిశీలించి, ఇబ్బందికర పరిస్థితుల్లో ఉన్న రైతన్నలకు భరోసానిస్తూ.. విశ్వాసం కల్పించేలా వారితో మమేకం కావాలని కేటీఆర్ సూచించారు. పార్టీ విస్తృతంగా నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను సమన్వయ పరుస్తున్న పార్టీ ఇన్‌చార్జిలు, పార్టీ ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో కేటీఆర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం వేగంగా చేపడుతున్న కార్యక్రమాలను పార్టీ ఎమ్మెల్యేలు పర్యవేక్షించాలన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ రోడ్ల బలోపేతం అంశంపైనా దృష్టి సారించాలని, వర్షాకాలం లోపల పనులు పూర్తయ్యేలా సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో ఉపాధి హామీతో పాటు పంచాయతీ రాజ్ శాఖ, పట్టణ ప్రగతి, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల్లో భాగంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల బిల్లుల చెల్లింపుపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిన నేపథ్యంలో వీటన్నింటిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉపాధిహామీకి సంబంధించిన రూ.1300 కోట్లు కేంద్రం పెండింగ్‌లో పెట్టడంతో బిల్లుల చెల్లింపులు ఆలస్యమైందన్నారు.

వచ్చే నెల 29 నాటికి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు పూర్తి కావాలన్నారు. ఇందుకు సంబంధించి, ఇప్పటికే జిల్లా ఇన్‌చార్జిలుగా వెళ్లిన వారి ఆధ్వర్యంలో పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా

మిగతా... 2లో

## టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు

**హైకోర్టులో విచారణ 21కి వాయిదా**




హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): టీఎస్పీఎస్సీపేపర్ లీకేజ్ కేసును తెలంగాణ హైకోర్టు 21 మంగళవారానికి వాయిదా వేసింది. పేపర్ లీకేజ్ కేసులో మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి పాత్రపై దర్యాప్తు జరిపించాలని హైకోర్టులో తెలంగాణ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ అఫిడవిట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఇప్పటికే సీబీఐ దర్యాప్తు జరిపించాలని హైకోర్టులో పిటిషన్ వేశారు. బల్మూర్ వెంకట్ తో పాటు మరో ఇద్దరు అభ్యర్థులు పిటిషన్ వేశారు. గ్రూప్ 1 పేపర్ లో ఒకే జిల్లాకు చెందిన

మిగతా... 2లో

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి


**కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ**



హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవా లని సీఎం కేసీఆర్‌కు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ లేఖ రాశారు. ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రాష్ట్రంలో ఇప్పటివరకు సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించకపోవడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా అకాల వర్షాలవల్ల

మిగతా... 2లో

## ప్రజానాడి




## గవర్నర్‌కు నోటీసులు ఇస్తే

# తప్పుడు సంకేతాలు

**తెలంగాణ గవర్నర్‌పై ప్రభుత్వం పిటిషన్**

**విచారణను 27కు వాయిదా వేసిన సుప్రీం**

**సుప్రీంలో సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదన**

న్యూఢిల్లీ,మార్చి20(ప్రజామంటలు):తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్‌కు నోటీసులు ఇచ్చేందకు సుప్రీం నిరాకరించింది. తెలంగాణకు సంబంధించి 10 బిల్లులను ఆమోదించలేదంటూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ప్రభుత్వం పంపిన ఆ బిల్లులను గవర్నర్ వెంటనే ఆమోదించేలా ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ సర్కారు పిటిషన్‌లో కోరింది. ఇందుకు సంబంధించి తెలంగాణ గవర్నర్‌కు నోటీసులు జారీ చేసేందుకు సీజేఐ చంద్రచూడ్ ధర్మాసనం తొలుత



సిద్ధపడడంతో... గవర్నర్‌కు నోటీసులు ఇవ్వవద్దని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తి చేశారు.గవర్నర్‌కు, కేంద్రానికి నోటీసులు ఇస్తే అది తప్పుడు సంప్రదాయానికి దారి తీస్తుందని, గవర్నర్ పదవి రాజ్యాంగబద్ధమైనదని,

మిగతా... 2లో



## రేవంత్‌కు నోటీసులు

**పేపర్ లీక్‌లో కీలక పరిణామం**

**కెటిఆర్‌పై ఆరోపణలతో రేవంత్‌కు సిట్ నోటీసులు**

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీకుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. పేపర్ లీక్‌పై రేవంత్ చేసిన ఆరోపణలపై అధారాలు ఇవ్వాలని నోటీసులో పేర్కొంది. పేపర్ లీక్ మొత్తం మంత్రి కేటీఆర్ ఆఫీసు నుంచే వ్యవహారం సాగిందని, మంత్రికి తెలియకుండా ఇదంతా జరుగుతుందా? అని రేవంత్ ఇటీవల ప్రశ్నించారు. ఇందులో కేటీఆర్ పాత్ర కూడా ఉందన్నారు. లీకేజీ కేసులో ఏ2గా ఉన్న

మిగతా... 2లో

# అప్రమత్తం

**కరోనాపై అప్రమత్తం అయిన వైద్యశాఖ**

**మరోమారు అధికారులకు మంత్రి ఆదేశాలు**

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): ప్రపంచాన్ని వణికి స్తున్న కరోనా వైరస్‌పై తెలంగాణ ప్రభుత్వం అప్ర మత్తం అయ్యింది. కొత్తగా కేసులునమోదవుతున్న



నేపథ్యంలో ఆ దిశగా వైద్యఆరోగ్య శాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యాప్తి వార్తల నేపథ్యంలో అధికారులు కరోనా నివారణను దృష్టిలో పెట్టుకుని అనుమానితులను గుర్తించి భయాన్ని పోగొట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

మిగతా... 2లో

# రేవంత్‌కు నోటీసులు

**మొదటిపేజీ తరువాయి..**
రాజశేఖర్, మంత్రి కేటీఆర్ పీఏ తిరుపతి ఇద్దరూ దోస్తులని, రాజశేఖర్‌కు ఉద్యోగం ఇప్పించింది మంత్రి పీఏనేనని, ఆయన సూచనలతోనే ఔట్? సోర్సింగ్ ఉద్యోగికి ప్రమోషన్ ఇచ్చి టీఎస్? పీఎస్సీకి బదిలీ చేశారని రేవంత్ ఆరోపించారు. మంత్రి పీఏ తిరుపతే దీనికి ప్రధాన సూత్రధారి అని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేటీఆర్ షాడో సీఎం అయితే, ఆయన పీఏ షాడో మంత్రి అని రేవంత్ అన్నారు.. మంత్రి పీఏ సొంతూరు జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల మండలమని, రాజశేఖర్?ది కూడా ఇదే మండలమని, గ్రూప్1 పరీక్షలో ఈ మండలానికి చెందిన 100 మందికి పైగా 103కు పైగా మార్కులు వచ్చాయని ఆరోపణలు గుప్పించారు. అయితే వీటిపై వివరాలు ఇవ్వాలని సిట్ కోరింది. పేపర్ లీక్ పై ఆరోపణలు చేసే రాజకీయ నాయకులకు సిట్ నోటీసులు జారీ చేసింది. అయితే సిట్ నోటీసులు తనకు అందలేదని, అందితే స్పందిస్తానని రేవంత్ తెలిపారు.

# అప్రమత్తం

**మొదటిపేజీ తరువాయి..**
రాష్ట్ర ప్రభుత్వం కొవిడ్-19 వ్యాప్తి నిరోధానికి తీసుకున్న చర్యల మేరకు అధికారులు కృషి చేస్తున్నారు. మంత్రి హరీష్ రావు ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి ఆరా తీస్తున్నారు. ఆదేశాల మేరకు జిల్లాల్లోనూ వైద్య శాఖ అప్రమత్తమైంది. వైద్య విద్యార్థుల సహకారంతో అనుమానితులను పర్యవేక్షించనున్నారు. వ్యాధి అనుమానితులు దవాఖానకు వస్తే వెంటనే శాంపిల్స్ తీసుకుని పంపించేలా ఏర్పాట్లు చేశారు. కరోనా వైరస నివారణకు అవగహన ఒక్కటే నివారణకు మార్గం అని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్నారు. కరోనా వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చినందున భయాలు లేకుండా అందరూ టీకా తీసుకోవాలని మంత్రి హరీష్ రావు అన్నారు. దీనిపై ప్రజలకు అవగహన కల్పించి వారిని వైరసబారిన పడకుండా కాపాడాలన్నారు. ప్రజలు కరోనాపై అపోహలతో భయభ్రాంతులకు గురికావొద్దన్నారు. మనిషికి మనిషికి మధ్యదూరం కనీసం మీటర్ ఉండాలన్నారు. కరోనా బాధితులు తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు, తుంపర్ల ద్వారా కరోనా వ్యాప్తి చెందుతుం దన్నారు. బహిరంగ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు అందరూ నోటికి, ముక్కుకు అడ్డంగా మాస్కులు ధరించాలన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఒక చోటికి చేరవద్దన్నారు. చేతులను తరుచు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవా లన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, వృద్ధులు వైరసబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలి ప్రదేశాల్లో తిరగకుడదన్నారు.

# ముడిచమురు ధరలు తగ్గినా ..

### పెట్రో ధరల పెంపు ఎవరి కోసమో

### ప్రధాని మోడీకి ట్విట్టర్ వేదికగా కేటీఆర్ ప్రశ్న

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గినా దేశంలో పెట్రో ధరలు పెరిగిపోతుండటంపై ప్రధాని



నరేంద్రమోదీకి తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ట్విటర్ ద్వారా సూటి ప్రశ్న వేశారు. 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పుడు క్రూడాయిల్ ధర ఎక్కువగా ఉన్నా పెట్రో ధరలు తక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం క్రూడాయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ పెట్రో ధరలు ఎక్కువగా ఉన్నాయి. ఇలా క్రూడ్ ధర తగ్గినా పెట్రో ధరలు ఎందుకు పెంచుతున్నారని, ఈ పెంపుతో ఎవరికి ప్రయోజ నమని కేటీఆర్ ప్రశ్నించారు. ఆకాశమే హద్దుగా పెరిగిపోతున్న ఇంధర ధరలపై ప్రధాని నరేంద్రమోదీజీకి సూటి ప్రశ్న' అంటూ కేటీఆర్ తన ట్వీట్‌ను మొదలుపెట్టారు. దానికిందనే 2014 మే నెలలో ఒక బ్యారెల్ ముడి చమురు ధర 107 డాలర్‌లు ఉంటే లీటర్ పెట్రోల్ ధర రూ.71 ఉన్నదని.. 2023 మార్చి నాటికి బ్యారెల్ క్రూడాయిల్ ధర 65 డాలర్‌లకు తగ్గినా లీటర్ పెట్రోల్ ధర రూ.110కి పెరిగిందనే విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత లైన్‌లో 'క్రూడాయిల్ ధర పెరిగినప్పుడు దేశంలో ఇంధన ధరలను పెంచాల్సి వస్తే.. క్రూడాయిల్ ధర తగ్గినప్పుడు ఇంధన ధరలను తగ్గించ కూడదా..?' అని ప్రశ్నించారు. ఆ వెంటనే 'ఈ పెంపుతో ఎవరికి ప్రయోజనం..?' అంటూ మరో ప్రశ్న వేశారు. అదేవిధంగా 2014, 2023 సంవత్సరాల్లో క్రూడాయిల్, ఇంధన ధరల హెచ్చుతగ్గులను పోల్చిచూపుతున్న కొన్ని గ్రాఫ్‌లను కేటీఆర్ తన ట్వీట్‌కు జతచేశారు.

# మిషన్ భగీథతో తాగునీటి సమస్యకు చెక్

### మొక్కలు ఎండిపోకుండా చర్యలు: ఇంద్ర

హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు): హరితహారం కింద నాటిన మొక్కలు ఈ ఎండాకాలంలో ఎండిపోకుండా అన్ని జిల్లాల్లో అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. తాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు మిషన్ భగీథ కార్యక్రమాన్ని చేపట్టామని, వేసవిలో పట్టణంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ట్యాంకర్లతో తాగునీటిని అందిస్తామని మంత్రి అన్నారు. ప్రజలకు తాగునీటిని అందించడం ప్రభుత్వ కనీస బాధ్యత అన్నారు. సమస్యను పూర్తిగా



రూపుమాపాలనే ఉద్దేశంతో మిషన్ భగీరథ పథకానికి రూపకల్పన చేశారన్నారు. ఈ వేసవిలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా పోచంపాడ్ నుంచి నీటిని తీసుకొచ్చి సరఫరా చేస్తామన్నారు. తాగునీటికి సం బంధించి ఎలాంటి సమస్యలుంటే స్థానిక కౌన్సిలర్లను సంప్రదించాలన్నారు. గత ఏడాది కోట్ల మొక్కలు రాష్ట్రవ్యాప్తంగా నాటి సంరక్షిస్తున్నామన్నారు. వచ్చే ఏడాది కూడా జిల్లాలో సుమారు కోటి మొక్కలు నాటడానికి ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించామని చెప్పారు. రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చేందుకు హరితహారం పథకం ప్రారంభించామని అన్నారు. దీని విజయవంతానికి ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని అన్నారు. అడవుల విస్తీర్ణం తగ్గడంతోనే నేడు రైతులు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారని, దీనిని తగ్గించడానికే సీఎం కేసీఆర్ హరితహారం రూపొందించారన్నారు. వచ్చే ఏడాది మున్సిపల్ స్థలాలు, అటవీ ప్రాంతాల్లో విరివిగా మొక్కలు నాటేందుకు అధికారులు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేయాలని సూచించారు. హరితహారానికి ఎన్ని నిధులైనా కేటాయించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. పండ్ల జాతి మొక్కలు, పూలజాతి మొక్కలు అటవీ మొక్కలు పెంచుతున్నట్లు మంత్రి వివరించారు. జాతీయ రహదారులు, చేలగట్లు, చెరువుల గట్లపై మొక్కలు భారీగా నాటాలని, వాటి సంరక్షణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటి నుంచే ఆయా శాఖల ఆధ్వర్యంలో నాటే మొక్కల వివరాలు తెప్పించుకోవాలని, అందుకు అనుగుణంగా వారికి కావాల్సిన మొక్కలను పెంచేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు.

# ఇక దేశం కోసం...
# తెగబడి పోరాడుదాం

**మొదటిపేజీ తరువాయి..**
సైనికులకే దక్కుతుంది. ప్రజల ఆశీర్వాదం.. నిబద్ధత కలిగిన లక్షలాది కార్యకర్తల అసమాన కృషితో అపురూప విజయాలు సాధించి రెండుసార్లు తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికార పగ్గాలు చేపట్టింది. ఉద్యమ వీరులుగా ఆనాడు.. నవ తెలంగాణ నిర్మాణయోధులుగా ఈనాడు పట్టుదల.. అంకితభావంతో పని చేస్తూ అపూర్వ విజయాలు సాధించిపెట్టింది మీరే..! మీరిచ్చిన బలంతోనే 60 లక్షల సభ్యత్వంతో అజేయమైన శక్తిగా ఎదిగింది. బీఆర్ఎస్.. పంచాయతీ నుంచి పార్లమెంట్ దాకా ఎవ్వరికీ సాధ్యంకాని.. ఏకపక్ష విజయాలు సాధిస్తూ రికార్డులను తిరగరాసింది. 21 ఏండ్ల ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని.. ఆటుపోట్లను తట్టుకొని మొక్కవోని దీక్షతో ముందుకు సాగుతూ గమ్యాలను ముద్దాడిన గట్టిసిపాయి మన పార్టీ! కష్టసుఖాలల్లో కలిసినడుస్తూ.. ఒక్కొక్కరు ఒక్కో కేసీఆర్ పల్లెల్లో... గల్లీల్లో గులాబీ పతాకాన్ని పరెపలాడించి నాకు కొండంత అండగా నిలిచిన మీ రుణాన్ని ఎన్నడూ తీర్చుకోలేను..! ఇతరులకు పాలిటిక్స్ అంటే గేమ్.. బీఆర్ఎస్ కు మాత్రం టాస్క్..! రాజకీయాన్ని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే పవిత్ర కర్తవ్యంగా భావించి కొత్తపంథాలో నడుస్తూ కోటి ఆశలతో ఏర్పడ్డ తెలంగాణను కోటి కాంతులు విరజిమ్మే నేలగా తీర్చిదిద్దు కున్నామని వివరించారు. కష్టాలు.. కన్నీళ్లు.. కరువులతో అల్లాడిన తెలంగాణ.. ఇవ్వాళ పచ్చని పంటలతో చిరునవ్వులతో కళకళలాడు తున్నది..! ఆగమైపోయిన తెలంగాణ నేడు కుదుటపడ్డది.. కడుపునిండాతిని.. కంటినిండా నిద్రపోతున్నది.. ఒక్కో పథకం ఒక్కో ఆణిముత్యమై దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నది..! కలలో కూడా ఊహించని కార్యాలను చేపట్టి.. అసాధ్యం అనుకున్న పనులు సుసాధ్యం చేసి చూపించి... తెలంగాణను దేశానికి నమూనాగా నిలబెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వం.! అడిగినవీ.. అడగనవీ.. చెప్పినవీ.. చెప్పనవీ ఎన్నో పనులుచేస్తూ.. అందరి బంధువుగా నిలిచాం..ఏ వర్గాన్నీ చిన్నబుచ్చలేదు.. ఏ ఒక్కరినీ విస్మరించలేదు..! మనకు కులం లేదు.. మతం లేదు.. తెలంగాణ సమాజానికి పొత్తుల సద్దిమూట బీఆర్ఎస్... సంపదను పెంచుతూ.. ప్రజలకు పంచుతూ భారతదేశాన్ని సాకే ఐదారు రాష్ట్రాల్లోఒకటిగా అవతరించి ఉజ్వలంగా వెలుగొందుతున్నది తెలంగాణ.. ! అని అన్నారు. అబ్కీ బార్ కిసాన్ సర్కారు నినాదం ఎత్తుకొని దేశం కోసం బయలెల్లిన మన పార్టీ పైన కేంద్రంలోని బీజేపీ పార్టీ బరితెగింపు దాడులు చేస్తూ.. తెలంగాణ ప్రగతిని అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నది. వేల దాడులు.. లక్షల కుట్రలను ఛేదించి నిలిచి గెలిచిన పార్టీ మనది. నాడు మనం భయపడితే తెలంగాణ వచ్చేదా? సాహసమే ఊపిరిగా సాగుతున్న ప్రయాణం లో.. మీరే నా బలం.. మీరే నా బలగం..! తెలంగాణ చైతన్యం తొణికిసలాడే గడ్డ. ప్రజలే కేంద్రం బిందువుగా.. వారి సమస్యలే ఇతివృత్తంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీని తెలంగాణ సమాజం ఎన్నడూ వదులుకోదు. చిల్లర మల్లర రాజకీయ శక్తులను ఎప్పుడూ ఆదరించదు. తెలంగాణతో బీఆర్ఎస్ పార్టీది పేగుబంధం. పురిటిగడ్డపైన మరోసారి గులాబీ పార్టీ మరోసారి బ్రహ్మాండమైన విజయం సాధించడం తథ్యం..! ఇది ఎన్నికల సంవత్సరం.. నిరంతరం ప్రజల్లో వుంటూ పనికిమాలిన పార్టీలు పనికట్టుకొని చేసే దుష్ప్రచారాలను అప్రమత్తతతో తిప్పికొట్టాలి. భారత రాష్ట్ర సమితిని మరింత బలోపేతం చేసే బాధ్యత మీ భుజ స్కంధాలపైనే వుంది. ధర్మమే జయిస్తుంది..! జై తెలంగాణ.. జై భారత్..!అంటూ కెసిఆర్ తన లేఖలో పిలుపునిచ్చారు.

# దెబ్బతిన్న రైతులకు భరోసా ఇవ్వండి

**మొదటిపేజీ తరువాయి..**
కొనసాగుతున్నా యన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యకర్తలు సందేశాన్ని ఇవ్వబోతున్నారన్నారు. దాన్ని అన్ని ఆత్మీయ సమ్మేళనాల్లో చదివి వినిపించాలని, ప్రతి కార్యకర్తకు ఉద్యమ కాలం నుంచి పార్టీకి అండగా ఉంటూ రెండుసార్లు తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు దోహదం చేసిన విషయాన్ని వారికి గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి పంపే ప్రత్యేక సందేశాన్ని ప్రతి కార్యకర్తకు చేరేలా చూడాలన్నారు. ప్రతి నాలుగైదు డివిజన్లకు కలిపి ఒక ఆత్మీయ సమ్మేళనాలని ఏర్పాటు చేసుకోవాలని సూచించిన మేరకు ముందుకు పోవాలని, ఆత్మీయ సమ్మేళనాల్లో పార్టీ కార్యకర్తల ప్రాధాన్యత వారితో ఉన్న అనుబంధాన్ని వివరించేలా కార్యక్రమన్ని ముందుకు తీసుకుపోవాలన్నారు. సమావేశాల్లో పార్టీ శ్రేణుల ప్రాధాన్యత తెలంగాణ ప్రగతి ప్రస్థానం, తెలంగాణ రాకముందు ఉన్న పరిస్థితులు, వచ్చిన తర్వాత మారిన తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రం వంటి అంశాలను స్పృశించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని ప్రతీ కార్యకర్తకు అర్థమయ్యేలా వివరించాలని పిలుపునిచ్చారు. దేశంలో ప్రస్తుతం ఉన్న సామాజిక ఆర్థిక పరిస్థితులపైనా కూడా విస్తృతంగా చర్చ జరగాలన్నారు. ముఖ్యంగా మోదీ ప్రభుత్వ హయాంలో పెరిగిన పెట్రోల్ ధరలతో పాటు నిత్యవసర సరుకుల ధరలు మోదీ ప్రభుత్వ విధానాల వైఫల్యాలపై సైతం పార్టీ కార్యకర్తలకు అర్థమయ్యేలా చర్చించి.. ప్రజా బాహుల్యంలోకి తీసుకెళ్లాలా చూడాలన్నారు. మోదీ ప్రభుత్వం అటు దేశ ప్రజలతో పాటు, తెలంగాణ రాష్ట్రానికి చేసిన అన్యాయాలను ప్రత్యేకంగా చర్చించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నిధులు రాకుండా అడ్డుకోవడం, ఇవ్వాల్సిన ఇవ్వకుండా పెండింగ్‌లో పెట్టడం, తద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రగతిని అడ్డుకుంటున్న తీరును కూడా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు.
ఃరాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను మహిళా లోకానికి చేరేలా చూడాలన్నారు. ఇంకా ఎక్కడైనా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలు ప్రారంభం కాకుంటే వెంటనే ప్రారంభం చేసుకోవాలని కార్యకర్తలకు, నాయకులకు కేటీఆర్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆత్మీయ సమ్మేళ నాలకు రాష్ట్రస్థాయి నాయకులు, పార్టీ నేతలు ప్రత్యేక అతిథులుగా హాజరవుతారని, ఏప్రిల్ 20న
నాటికి ఆత్మీయ సమ్మేళనాలు పూర్తి చేసుకుంటే ఏప్రిల్ 25వ తేదీన నియోజకవర్గస్థాయిలో పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించు కోబోతున్నామన్నారు. ఒక్కో పార్టీ ప్రతినిధుల సమావేశంలో 1000 నుంచి 1500 మంది పార్టీ ప్రతినిధులతో ఈ సమావేశాలు ఉండనున్నాయన్నారు. ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో జెండా పండుగ కార్యక్రమం ఉంటుందన్నారు. ఏప్రిల్ 7వ తేదీన పార్టీ ప్లీనరీ జరుగుతుందని, దీనికి పార్టీ ఆహ్వానించిన ప్రతినిధులు మాత్రమే హాజరవుతారన్నారు.

# రైతుల పేరిట రాజకీయం చేయొద్దు

**మొదటిపేజీ తరువాయి..**
రైతులు, సాగుకు తొలి ప్రాధాన్యత ఇచ్చిందని స్పష్టం చేశారు. ధాన్యం కొనేది లేదని కేంద్రం చెప్తే కాంగ్రెస్ నేతలు ప్రశ్నించలేదు. రైతుబంధు, రైతుబీమా, ఉచిత విద్యుత్‌తో రైతుల్లో విశ్వాసం పెరిగింది అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదిలావుంటే ఇటీవల కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులను తప్పకుండా ఆదుకుంటామని రాష్ట్ర రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ఎల్పీ లో ఎమ్మెల్యేలు వివేకానంద గౌడ్, సండ్ర వెంకట వీరయ్య, గండ్ర వెంకట రమణారెడ్డితో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను మంత్రులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారని రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో అధికారులు పంట నష్టాన్ని అంచనా వేస్తున్నారు. కేంద్రం ఎలాంటి సహాయం చేయకున్నా రైతులను ఆదుకుంటున్నామని తెలిపారు. కసీఆర్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని స్పష్టం చేశారు. పంట నష్టం అంచనాలు పూర్తయ్యాక రైతులను తప్పకుండా తప్పకుండా ఆదుకుంటామన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాష్ట్రానికి బృందాలను పంపించాలని కోరారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై కూడా ఉందన్నారు. పంట నష్టంపై గతంలో కేంద్రానికి ఎన్నిసార్లు అంచనాలు పంపినా నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు.
బీజేపీ ప్రభుత్వం లేని రాష్ట్రాలకు కేంద్రం ఏ రకంగానూ సహాయపడటం లేదన్నారు. కేంద్రం తెచ్చిన ఫసల్ బీమా యోజనతో రైతులకు ఎలాంటి లాభం లేదన్నారు. ఫసల్ బీమా యోజనతో రైతులకు నష్టం.. ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం చేకూరుతుందన్నారు. ఈ పథకం స్థానంలో కేంద్రం కొత్త పాలసీని తేవాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఫేస్ టూ ఫేస్ విచారణ

మొదటిపేజీతరువాయి..
డాక్యుమెంట్లపై ఆరాతీస్తున్నారు. మరోవైపు ఇదే కేసులో నిందితుడైన అభిషేక్ బోయినపల్లికి మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ కోర్టు నిరాకరించింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో నిందితుడి.. జైల్లో ఉన్న అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ పై విచారణ చేసిన న్యాయస్థానం.. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అభిషేక్ బోయినపల్లి.. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు. పిల్లల స్కూల్ అడ్మిషన్ కోసం హాజరుకావాల్సి ఉందని.. బెయిల్ ఇవ్వాలని కోరారు ఆయన. స్కూల్ లో పిల్లల అడ్మిషన్ కోసం నేరుగా హాజరుకావాల్సి ఉందని.. వారి భవిష్యత్, చదువులను దృష్టిలో




పెట్టుకుని బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్‌లో అభిషేక్ బోయినపల్లి కోరారు.
ఈ కేసులో ఈడీ విచారణ కొనసాగుతుంది. ఇప్పటికే 12 మందిని అరెస్ట్ చేయగా.. సౌత్ గ్రూపులో ఎమ్మెల్సీ కవిత పాత్రపై విచారణ కొనసాగుతుందని.. ఈ సమయంలో నిందితులకు బెయిల్ ఇవ్వటం ద్వారా సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని ఈడీ కోర్టుకు తెలిపింది. విచారణ పూర్తి కాకుండా బెయిల్ ఇవ్వొద్దని.. నిందితులు, అనుమానితులందరి విచారణ ఇంకా కొనసాగుతుందని కోర్టులో ఈడీ స్పష్టం చేసింది. పిటిషన్ ను పరిగణలోకి తీసుకున్న ఢిల్లీ హైకోర్టు.. అభిషేక్ బోయినపల్లి మధ్యంతర బెయిల్ పిటిషన్ పై విచారణను ఏప్రిల్ 12వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుంటే చట్టంపై గౌరవంతోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఈడీ విచారణకు హాజరవుతున్నారని ఎంపీ రంజిత్ రెడ్డి వెల్లడించారు. ఈడీ విచారణకు భయపడి కాదని.. చట్టంపై గౌరవంతో కవిత వెళ్తున్నారాని తెలిపారు. విపక్షాలను టార్గెట్ చేసి దర్యాప్తు సంస్థలతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. ఈడీ విచారణకు హాజరవ్వాలా లేదా అన్న అంశంపై న్యాయవాదులతో ఎమ్మెల్సీ కవిత చర్చలు జరిపారు. సుదీర్ఘ చర్చల తర్వాత ఈడీ విచారణకు హాజరవ్వాలని ఎమ్మెల్సీ కవిత నిర్ణయం తీసుకున్నారు.
ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం 10:30 గంటలకు ఢిల్లీలోని కేసీఆర్ నివాసం నుంచి ఈడీ కార్యాలయానికి బయలుదేరారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఈ నెల 20న హాజరవ్వాలంటూ ఎమ్మెల్సీ కవితకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ తో కలిసి ఆదివారం ఢిల్లీకి చేరుకున్నారు. ఈ కేసుకు సంబంధించి ఎమ్మెల్సీ కవితను ఇప్పటికే సీబీఐ విచారించింది. ఆ తర్వాత మార్చి 11న ఢిల్లీలో ఈడీ ముందు విచారణకు కవిత హాజరయ్యారు. ఉదయం 11 గంటలకు వెళ్లిన ఎమ్మెల్సీ కవిత రాత్రి 8.05 నిమిషాలకు తిరిగి వచ్చారు. ఇదే సమయంలో ఈడీ మార్చి 16న రావాలని నోటీసు ఇచ్చింది. కానీ ఆ రోజు ఆమె హాజరవలేదు. దీంతో ఈడీ 20వ తేదీన హాజరవ్వాలని కవితకు మరోసారి నోటీసులు పంపింది. ఈ క్రమంలో ఢిల్లీలోని సీఎం కేసీఆర్ అధికార నివాసం నుంచి కవిత తన భర్త అనిల్, సీనియర్ అడ్వకేట్ సోమా భరత్ కుమార్‌తో కలిసి ఈడీ కార్యాలయానికి బయల్దేరారు. కవితకు మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా కవిత వారందరికీ అభివాదం చేశారు. కవిత ఈడీ విచారణకు హాజరు కావడం ఇది రెండోసారి. ఈ నెల 11న కవిత తొలిసారి ఈడీ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. మళ్లీ 16వ తేదీన విచారణకు హాజరు కావాలని ఈడీ నోటీసులు జారీచేసింది.
ఈడీ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత గత గురువారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం విదితమే. ఈడీ ఈ నెల 7, 11 తేదీల్లో తనకు సమన్లు ఇచ్చిందని, మనీలాండరింగ్ నిరోధక చట్టం-2002లోని 50(2), 50(3) నిబంధనల మేరకు ఇచ్చిన నోటీసు అమలును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వు జారీ చేయాలని కోరారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం వికలాంగులు, మహిళలను ఇండ్ల వద్దే విచారించాలని, ఈడీ ఈ నిబంధనలను ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. తనను కార్యాలయానికి పిలిచి ఈడీ విచారించటం చట్టవ్యతిరేకమని ప్రకటించాలని కోరారు. తన ఇంటి దగ్గర ఈడీ విచారణ చేయటమో, లేకపోతే వీడియో కాన్ఫ రెన్స్ విధానంలో దర్యాప్తు చేసేలా ఉత్తర్వులివ్వాలని కోరారు.

# పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మొదటిపేజీ తరువాయి..**
పంట నష్టపోయిన రైతులందరికీ యుద్ధ ప్రాతిపదికన పరిహారం అందించాలన్నారు. వ్యవసాయంలో అద్భుతాలు సృష్టించేందుకు రైతులకు ఉచితంగా ఎరువులు, విత్తనాలు అందిస్తామని గతంలో మీరు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంటల బీమా పథకం రూపకల్పన విషయంలో మీ నిర్లక్ష్యంవల్ల తెలంగాణ రాష్ట్రంలో ఏళ్ల తరబడి రైతులు నష్టపోతూనే ఉన్నారని ఆరోపిస్తూ బండి సంజయ్ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రానికి వర్తింపజేస్తే రైతులకు పరిహారం అందే అవకాశముండేదని.. బీజేపీకి పేరొస్తుందనే అక్కసుతో మీరు ఈ పథకాన్ని రాష్ట్రానికి వర్తింపజేయక పోవడంవల్ల ఏళ్ల తరబడి రైతులు నష్టపోతూనే ఉన్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపునైనా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయకుండా రైతుల నోట్లో మట్టికొడుతుండటం క్షమించరాని నేరం అన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి రైతుల విశాల ప్రయోజ నాలను ద్రుష్టిలో పెట్టుకుని సమగ్ర పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

# టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసు

**మొదటిపేజీ తరువాయి..**
20 మందికి అధిక మార్కులు రావడం అనుమానంగా ఉందని బల్మూర్ వెంకట్ పేర్కొన్నారు.
ఇటీవల మంత్రి కేటీఆర్ మీడియా సమావేశంలో చేసిన వాఖ్యలు కూడా అనుమానా లకు తావిస్తున్నాయన్నారు. పేపర్ లీకేజీ వ్యవహారంలో ఇద్దరి పాత్ర మాత్రమే ఉందన్న కేటీఆర్ వాఖ్యలు విచారణను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని బల్మూర్ వెంకట్ తెలిపారు. సిట్ దర్యాప్తును ప్రభుత్వం ప్రభావితం చేస్తుందనే




అనుమానాలు ఉన్నాయన్నారు. కాగా, మార్చి 21న మంగళవారం పిటిషన్ తరపు వాదనలు వినిపించనున్నారు నేషనల్ కాంగ్రెస్ లీగల్ సెల్ ప్రసిడెంట్ వివేక్ ధన్కా. తెలంగాణ హైకోర్టు ఈ పిటిషన్ పై మార్చి 21న విచారణ జరుపనుంది.

# అశ్లీలత ఉంటే
# కఠిన చర్యలు

**మొదటిపేజీ తరువాయి..**
వస్తోన్న ఫిర్యాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. స్వేచ్ఛ అనేది కేవలం క్రియేటివిటీ కోసమేనని.. అశ్లీలతకు కాదని స్పష్టం చేశారు. అవధులు దాటితే ప్రభుత్వం జోక్యం చేసుకోవడానికి వెనకాడదని హెచ్చరిక చేశారు. 'కేవలం క్రియేటివిటీ కోసమే ఈ ప్లాట్‌ఫాంలకు స్వేచ్ఛ ఇచ్చారు, అశ్లీలతను చూపించడానికి కాదు. ఎవరైనా పరిధి దాటినా, క్రియేటివిటీ పేరుతో అసభ్యకర పదజాలాన్ని వాడినా అస్సలు అంగీకరించం' అని అనురాగ్ ఠాకూర్ అన్నారు. ఓటీటీ ప్లాట్‌ఫాంలలో అశ్లీలత, అసభ్యకర పదజాలం ఎక్కువైపోతోందని వస్తోన్న ఫిర్యాదులపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని ఠాకూర్ చెప్పారు. ఒకవేళ ఓటీటీ నిబంధనల్లో మార్పులు చేయాల్సి వచ్చినా దానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ వెనకాడదని స్పష్టం చేశారు. ఒక్కసారి ప్రభుత్వం చర్యలు తీసుకున్నాక మళ్లీ వెనకడుగు వేసే ప్రసక్తే లేదని హెచ్చరికలు జారీ చేశారు.
ప్రస్తుతం ఉన్న సెన్సార్‌షిప్ వ్యవస్థ గురించి ఠాకూర్ మాట్లాడుతూ.. 'కంటెంట్‌పై వచ్చిన ఫిర్యాదులను మొదటి దశలో పరిష్కరించాల్సిన బాధ్యత నిర్మాతదే. అందిన ఫిర్యాదుల మేరకు అవసరమైన మార్పులు చేసి 90 నుంచి 92 శాతం వారే పరిష్కరించాలి. ఆ తరవాత ఫిర్యాదులను పరిష్కరించే బాధ్యత వారి అసోసియేషన్ చూసుకోవాలి. అసోసియేషన్‌లో వీలైనంత వరకు ఫిర్యాదులన్నింటినీ పరిష్కరించాలి. చివరిగా ఆ ఫిర్యాదులు ప్రభుత్వం దగ్గరికి రావాలి. నిబంధనలకు అనుగుణంగా ఇక్కడ శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం. కానీ, గత కొన్ని రోజులుగా ఈ ఫిర్యాదుల సంఖ్య పెరగడం మొదలైంది. దీన్ని మా మంత్రిత్వ శాఖ చాలా సీరియస్‌గా తీసుకుంటోంది. ఒకవేళ ఈ వ్యవస్థలో ఏదైనా మార్పులు అవసరం అనుకుంటే వాటిని చేయడానికి మా మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉంది' అని హెచ్చరించారు. ఓటీటీ సెన్సార్‌షిప్ కోసం ఒక కొత్త వ్యవస్థను తీసుకురావాలని కిందటేడాది వచ్చిన పిటిషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. ఓటీటీ ప్లాట్‌ఫాంలలో విడుదలకు ముందే కంటెంట్‌ను సెన్సార్ చేయడానికి ఒక ప్రివ్యూ కమిటీని ఏర్పాటు చేయాలని మిర్జాపూర్‌కు చెందిన సుజీత్ కుమార్ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను విచారించిన చీఫ్ జస్టిస్ యుయు లలిత్, జస్టిస్ బేలా ఎం త్రివేదిలతో కూడిన బెంచ్ తిరస్కరించింది. అటువంటి వ్యవస్థ ఏర్పాటు ఆచరణ సాధ్యం కాదని తేల్చి చెప్పింది.

# గవర్నర్‌కు నోటీసులు ఇస్తే
# తప్పుడు సంకేతాలు

**మొదటిపేజీతరువాయి..**
అటువంటి వారికి నోటీసులు ఇవ్వడం సరికాదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం చెబుతున్న బిల్లులలో కొన్నింటిని కొద్ది రోజుల క్రితమే పంపారని... అసలు విషయం ఏమిటో తెలుసుకొని కోర్టుకు నివేదిస్తానని తుషార్ మెహతా కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సోమవారం నాటికి కోర్టుకు వివరాలు చెప్పాలని సీజేఐ చంద్రచూడ్ సూచించి తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేశారు. బిల్లుల ఆమోదంలో గవర్నర్ వైఖరికి నిరసనగా తెలంగాణ ప్రభుత్వం సుప్రీం గడప తొక్కింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టులో తెలంగాణ గవర్నర్ వర్సెస్ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ నడుస్తోంది. గవర్నర్ తమిళి సై బిల్లు లను ఆమోదించకపోవడంపై తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో గవర్నర్ కు నోటీసు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. కేంద్రానికి నోటీసులు ఇస్తామని పేర్కొంది. తదుపరి విచారణ సోమవారానికి వాయిదా వేసింది న్యాయస్థానం. రాష్ట్ర ప్రభుత్వం పంపిన పలు బిల్లులను గవర్నర్ తమిళి సై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో పెట్టారని సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. రాజ్‌భవన్ తీరును వ్యతిరే కిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సుప్రీం కోర్టులో సివిల్ పిటిషన్ దాఖలు చేశారు. రాజ్యాంగంలోని 32వ అధికరణం ఆధారంగా ఈ పిటిషన్ వేశారు. పిటిషన్‌లో గవర్నర్ కార్యదర్శి, కేంద్ర న్యాయశాఖ కార్యదర్శిని ప్రతివాదులుగా చేశారు. శాసనసభ, శాసనమండలి బిల్లులను ఆమోదించిన తర్వాత గవర్నర్‌కు పంపితే మొత్తం పది బిల్లులకు రాజ్‌భవన్ ఆమోదం తెలుపలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజ్‌భవన్ తీరు వల్ల ప్రజా ప్రభుత్వం చట్టసభల ద్వారా తీసుకొన్న నిర్ణయాలు అమలుకు నోచుకోవడం లేదని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు కుంటుపడ్డాయని 194 పేజీల పిటిషన్‌లో తెలిపారు.

# బురుదమయంగా మారిన ముస్తఫాపూర్ రహదారి

**ఇబ్బందులు పడుతున్న ప్రజలు, వాహనదారులు**

**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల పరిధిలోని ముస్తఫాపూర్ గ్రామం నుండి కొత్తకొండ గ్రామానికి వెళ్లే రహదారి గత రెండు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికే నీరు నడిరోడ్డుపై



నిలవడంతో రహదారి బురదమయంగా మారడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గట్ల నర్సింగాపూర్ మెయిన్ రోడ్ స్టేజీ నుండి కొత్తకొండ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి. కానీ ఎందుకో రోడ్డు నిర్మాణ పనులను ప్రస్తుతానికి నిలిపివేశారు. ఈ మేరకు ముస్తఫాపూర్ రహదారిపై వర్షం నీరు నిలిచి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై నీరు నిలవకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వేడుకుంటున్నారు.

# సరస్వతి విగ్రహ స్థాపన స్మరణ దినోత్సవం

**ఇబ్రహీంపట్నం మార్చి 20 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల లో సరస్వతీ విగ్రహ స్థాపన స్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెట్లపల్లి బాలకృష్ణయ్య నరసమ్మ దంపతుల స్మారకార్థం వారి కుటుంబ సభ్యులు సరస్వతీ





మాత కి ప్రత్యేక పూజలు నిర్వహించి, పాఠశాలలోని 300 మంది విద్యార్థులకు అన్నదానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో చెట్లపల్లి కుటుంబ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామ సర్పంచ్ లతా సత్యనారాయణ, ఉప సర్పంచ్ గూడ రామ్ రెడ్డి, పాఠశాల శ్రేయోభిలాషులు అలిశెట్టి రాజారెడ్డి, మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు

**సికింద్రాబాద్ మార్చి 20 (ప్రజామంటలు):** హైదరాబాద్ నగరంలోని చంచల్ గూడ ప్రాంతంలోని మాదన్న పేట గ్రామంలో సికింద్రాబాద్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్భంగా మాదన్నపేట గ్రామానికి




చెందిన దాదాపు 250 మంది మహిళలకు ఉచితంగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. సన్షైన్ హాస్పిటల్ చైర్మన్ డా. గురువారెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రూ. కోటి ఇరవై లక్షలు విలువ కలిగిన ఈ%--%మొబిలిటీ వేన్ కు రోటరియన్ దయానంద్ గౌరీ ఆర్థిక సహాయాన్ని అందచేసారు. మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్, ఆర్య సమాజ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ రోటరియన్ చంద్రకాంత్ వైస్ ప్రెసిడెంట్ కళ్యాణి, డైరెక్టర్ లు అనూష , భరత్ రెడ్డి, టీఎంకె మూర్తి 2023-%--%24 అసిస్టెంట్ గవర్నర్ మల్లికార్జున దీక్షిత్, మీరా గౌరీ తెలంగాణ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్ పర్సన్ రాజా రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బర్త్ డే వేడుకలు

**సికింద్రాబాద్ మార్చి 20 (ప్రజామంటలు):** హుజురాబాద్ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో పలువురు బీజేపీ,ముదిరాజ్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు వెంకటేశ్వర్లు శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పృథ్వీరాజ్, శ్రీనివాస్ రాజ్, రమేశ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా

- **ఉర్దూ మీడియం పాఠశాల పనులు ప్రారంభించాలని దీక్ష**

**మెట్ పల్లి మార్చి 20 (ప్రజామంటలు):** పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించకుండా. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని పనులను వెంటనే ప్రారంభించాలని మర్కజ్ ఇంతేజామీ కమిటీ మిల్లతే-ఎ-ఇస్లామియ అధ్యక్షుడు ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణ స్థలం వద్ద ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉర్దూ మీడియం పాఠశాల నూతన భవన నిర్మాణానికి 2022 డిసెంబర్ 28వ తేదీన ఎమ్మెల్యే భూమి పూజ చేశారని గుర్తు చేశారు. అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. ఉర్దూ మీడియం విద్యార్థులకు స్వంత భవనం లేకపోవడంతో వేరే పాఠశాలలో ఒక పూట కొంతమంది విద్యార్థులకు మరో పూట మరి కొంతమంది విద్యార్థులకు పాఠాలు బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. పాత భవనం శిథిలావస్థకు చేరుకొని పెచ్చులు ఊడుతూ గాయాలపాలైన విద్యార్థులకు నూతన భవనం నిర్మాణం జరుగుతుందని సంతోషం ఉండేదని నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పనులు మొదలు పెట్టకపోవడంతో విద్యార్థులు నిరాశ చెందుతున్నారన్నారు. వచ్చే నూతన విద్య సంవత్సరంలోనైనా విద్యార్థులకు నూతన భవనంలో పాఠాలు బోధిస్తారేమోనని ఆశగా ఎదురు చూస్తుంటే వారి ఆశలు అడియాశలవుతున్నాయని అన్నారు. విద్యార్థులు సగం సగం చదువులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ భవన నిర్మాణం విషయంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. పాఠశాల పనుల గురించి ప్రశ్నించినప్పుడు మాత్రమే ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పనులు ప్రారంభిస్తున్నామని చెబుతూ అందరినీ ఫూల్స్ చేస్తున్నారని ఆరోపించారు. భవాన నిర్మాణానికి ఇప్పటికైనా మోక్షం లభిస్తుందా లేదా అని ప్రశ్నించారు.ఎమ్మెల్యే, అధికారులు ముస్లిం మైనార్టీల పట్ల ఉన్న వివక్షను వీడి సకాలంలో భవన నిర్మాణాన్ని ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. లేని పక్షం లో విద్యార్థుల భవిష్యత్తు కోసం ఆమరణ నిరాహార దీక్ష కు కూడా వెనకాడబోనని తెలిపారు. ఈ కార్యక్రమములోమర్కజీ కమిటి సభ్యులు షకీల్, సాధక్, ఫారుక్ అలీ, తమీజ్, యూసుఫ్, సమియోద్దిన్, జావిద్, అజార్, అఫ్రోజ్, ఆసిఫ్, నయీం, తోఫిక్ ఎంఐఎం పార్టీ నాయకులు మహ్మద్ అఖీల్, మహ్మద్ అక్రమ్, ఘని రహమాన్, కాంగ్రెస్ నాయకులు ఖాజా అజీమ్, పొట్ట గోపి, పుల్ల రాజగౌడ్, ఆసిఫ్, మదర్, ముజ్జు, రహమాన్, అజీస్, మోసిన్ పాఠశాల విద్యార్థులు మరియు పలువురు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.



# టిఎస్ పిఎస్సి ఏఈ ప్రశ్నపత్రాల లీకేజీకి నిరసనగా బిజెపి ధర్నా

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** జనగామ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో టిఎస్ పిఎస్సి ఏఈ ప్రశ్న పత్రాల లీకేజీ కి నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జనగామ అసెంబ్లీ కన్వీనర్ బల్ల శ్రీనివాస్ అధ్యక్షత వహించగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సుమారుగా 36 లక్షల మంది నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులు అందరికీ లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి 3016 రూపాయలు చెల్లించాలని, తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిరుద్యోగులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, పేపర్ లీకేజీ పై హైకోర్టు సీటింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, లీకేజీకి నైతిక బాధ్యత వహించి ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాజాపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్యాసాగర్ రెడ్డి ఒడుగుల రమేష్ రాష్ట్ర నాయకురాలు గాడిపల్లి ప్రేమలత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, భువనగిరి పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్ ఉడుగుల



శ్రీలత, సీనియర్ నాయకులు అంకుగారి శశిధర్ రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ తండ్యాల లక్ష్మారెడ్డి, దేవర ఎల్లయ్య, పిట్టల సత్యం, జనగామ మండల శాఖ అధ్యక్షులు తిరుపతి, గుజల నారాయణ, పెద్దోజు జగదీష్, మహిపాల్, మహేందర్ రెడ్డి, రామ్ కోటి నాయక్ నవీన్, చంద్రం పాల్గొన్నారు.

# అలరించిన ఉదాన్ ఉత్సవ్ -2023

**సికింద్రాబాద్ మార్చి 20 ( ప్రజామంటలు):** భోలక్ పూర్ లోని దేవుని తోట భవాని శంకర ఆలయ ఆవరణలో ఎస్.ఆర్.కే. గ్రూప్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో జరిగిన ఉదాన ఉత్సవ్-





2023 వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ.... చిన్నారులు చదువును భారం అనుకోకుండా, ఇష్టపడి చదవాలన్నారు. భవిష్యత్ లో ఉన్నత స్థానంలో స్థిరపడేందుకు పిల్లలకు చిన్నప్పటి నుంచే చక్కటి విద్యా భోధన చేస్తున్న బడ్జెట్ స్కూల్స్, ఉపాధ్యాయ బృందం ఎంతో అభినందనీయులన్నారు. జీవితంలో చదువు ఎంతో ముఖ్యమైనదని, ఒక పేదవాడి పిల్లలు భవిష్యత్ లో గొప్ప ధనవంతులు కావాలన్నా, ఒక సత్య నాదేళ్ళ, సుందర పిచాయ్ లాంటి గొప్ప ప్రపంచ స్థాయి పొజిషన్ లో నిలవాలన్నా కావాల్సింది ఒక్క చదువు మాత్రమే నని, కష్టపడి చదువుకుంటేనే భవిష్యత్ బంగారు మయం అవుతుందన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన కల్చరల్ ప్రోగ్రామ్స్ సభికులను ఎంతో ఆకట్టుకున్నాయి. భారత్ వికాస్ తెలంగాణ ప్రాంత్ ప్రెసిడెంట్ నరేంద్ర కృష్ణ, బీజేవైఎమ్ ట్రెజరర్ సాయి ప్రసాద్, ఎస్.ఆర్.కే గ్రూప్ స్కూల్స్ ప్రిన్సిపాల్ సుజాత, ఛైర్మన్ శివరామకృష్ణ, ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రటరీ మధుసూదన్, సికింద్రాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ తడిసిన రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ లు పూబంతులు పాట

**పల్లవి:**
టెన్త్ లు పూబంతులు
చక్కగా చదవండి చామంతులు
చెడిపోవద్దు సిరిమల్లెలు
మీరు మంచిగా
చదవాలి మందారాలు
**చరణం:**
పది యేండ్ల నుంచి
పైసా పని చెప్పకుండా
పావురమోలె పెంచి
పది చదివించారు
గాసానికి లేకున్నా
గైడ్ లెన్నో తెచ్చినారు
బువ్వకు లేకున్నా
బుక్కు లెన్నో కొనుక్కొచ్చినరు
**చరణం:**
పూటకు లేకున్నా
పుస్తకాలు ఎన్నో తెచ్చి
కడుపు కట్టుకొని
కాఫీలు కలములు కొనుక్కొచ్చినారు
కొరత బట్టిన బట్టలతో వాళ్లు ఉండి కొత్త
బట్టలు కొనుక్కొచినారు
వాల్ల కాళ్లకు చెప్పులు లేకున్నా
మన కాళ్లకు బూట్లు తెచ్చినారు
**చరణం:**
ఐదు పైసల మందము
పని చెప్పకుండా




ఆటపాటలతో మనల్ని
చదివించినారు
కురిచే ఇల్లు కప్పకుండా
వర్షాకాలము వచ్చిందని
వానల బిడ్డలు తడు వద్దని
గొడుగులు మనకు తెచ్చినారు
**చరణం:**
పరీక్ష ఫీజులు వచ్చినాయి అంటే
పని చేసి పైసలు తెచ్చినారు
కష్టపడింది అంతా
మన చదువుల కోసం దార పోశారు
సరుపు తొనీ వాళ్లు స్నానాలు చేసి
సంతూర్ సబ్బులు మనకు కొని తెచ్చినారు
నీళ్లల్లో వాగుల్లో వాళ్ళ బట్టలు ఉత్తుకోని
నిర్మ సబ్బులు మనకు తెచ్చినారు.
**చరణం:**
ఇష్టపడి చదువుకొని
పది పాసై పై చదువులకు పోదాం
కన్నవారి కలలు నెరవేర్చి
మనకంటూ ప్రత్యేకతను, ప్రాముఖ్యతను
సంపాదించు కుందాం.
అనుకున్నది సాధించి తీరుదాం.

**రచన:**
**జనగామ శంకర్, తెలంగాణ సాంస్కృతిక సారథి, కవి,గాయకులు**
**కొత్తపల్లి, జనగామ జిల్లా.**
**ఫోన్: 9866535732**

# ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ జూమ్ సమావేశంలో రేణుకుంట్ల మురళి

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** ది ఫర్టైల్ బ్రేన్స్ అంతర్జాతీయ ఆంగ్ల సాహితీ సంస్థ "మదర్ (అమ్మ)" అనే శీర్షిక పై జూమ్ సమావేశం సంస్థ అధినేత కె. ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సోమవారం




నిర్వహించారు. ఈ జూమ్ సమావేశంలో ప్రపంచ దేశాలు కెనడా, యుకే, యుఎస్ఏ, ఫిలిఫ్ఫీన్స్, పాకిస్తాన్, బ్రెజిల్, సింగపూర్, ఇస్రాయెల్, బంగ్లాదేశ్, ఇండియా నుండి దాదాపు ముప్పై మంది కవులు, రచయితలు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి సంస్థ కో-కన్వీనర్, రేణుకుంట్ల మురళి చురుకుగా పాల్గొంటున్నారు. ఈ సమావేశంలో షాలిని నంద కియోల్యార్, శ్యాం ప్రసాద్ పట్నాయక్, జెన్నఫర్ ఎం. గార్నటజ్, గంగలక్ష్మి పట్నాయక్, రోని టక్కర్, రే విటాకర్, మిల్రడ్ ఫర్, సుజాత పాల్, రూపా సర్కార్ గౌర్, మనటిట హుచిన్ సన్, ఇసాక్ కొహిన్, బిసర్కా, సువర్ణ, సుశీల గంగ్వాని,శ్రీధరన్ పరకోడే, కల్నల్ గోపాల్ పుర్ధన్, ఫ్రంచేసా కిర్ ఫ్రట్రిక్, పారమిత సరంగి, మిలిదాస్, గుస్తవ్ సల్లాస్, జహంగీర్ అలామ్ రుస్తుమ్, లక్ష్మన్ రావు, సుడిపా మిస్రా, గార్గి సహ, ప్రభాశాస్త్రి, జ్యోశుల, అఫ్తబ్ తారిక్ తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా హాస్పటల్ కు డిస్టిక్ రెసిడెన్సి ప్రోగ్రామ్ కింద రెండవ సంవత్సరం చదువుతున్న 13 మంది ఎండి ఎంఎస్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ మెడికల్ విద్యార్థులుప్రిన్సిపాల్ డాక్టర్ గోపాలరావు, సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణకర్ రాజు సమక్షంలో మూడు నెలల ట్రైనింగ్ కోసం జాయిన్ అయ్యారు.


# బంగారు తెలంగాణలో జీతాల కొరకు ఎదురుచూడాల్సిన దుస్థితి

**టిపిటిఎఫ్ డిమాండ్**

**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ భీమదేవరపల్లి మండల కమిటీ సమావేశం ముల్కనూర్ బీజే కాలనీ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. ఈ



సమావేశానికి ముఖ్య అతిథిగా వచ్చిన టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సకాలంలో జీతాలు చెల్లింపు ఉద్యమించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఆర్థిక శాఖ ఆధ్వర్యంలోని ఈ-కుబేరులో నెలల తరబడి పెండింగులో ఉన్న బిల్లులను మార్చి నెల 31 లోగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24 న హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద నిరసన ప్రదర్శనలో టీచర్లు, పెన్షనర్లు అధికసంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు కాలేషి కొమురయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి ఎనుగు శంకర్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు దొంతరవేణి లక్ష్మణ్, వొద్నాల సదానందం, శ్రీరామ్, పాలకుర్తి సదయ్య పాల్గొన్నారు.



స్థానిక జగిత్యాల ఏసిఎన్ ఛానల్ రిపోర్టర్ సామ మహేష్ 12వ వివాహ వార్షికోత్సవము సందర్భంగా జగిత్యాల జడ్పీ చైర్ పర్సన్ శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు. పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నక్కరాధ రవీందర్ రెడ్డి, అర్బన్ జడ్పీటీసి మహేష్, పాక్స్ చైర్మన్లు సందీప్ రావు, మహిపాల్ రెడ్డి, జుంబర్తి శంకర్

# అవినీతి మరకలను పట్టించుకోని ప్రభుత్వం!

దేశంలోని ఇతరరాష్ట్రాలతో పోలిస్తే...తెలంగాణ ఆకాం క్షలకు అనుగుణంగా ఉన్నంతలో అభివృద్ధికి కసరత్తు చేస్తూనే ఉన్నారు. తెలంగాణ ప్రభుత్వం ముందుచూపుతో ప్రజల సహకారంతో సుస్థిర అభివృద్ధికి ప్రణాళిక ను రూపొందించుకోగలిగింది. అన్ని వర్గాల సంక్షేమం, అన్ని రంగాల అభివృద్ధికి ఆలంబనగా నిలిచేలా చేసింది. బంగారు తెలంగాణ లక్ష్యమని బిఆర్ఎస్ హామీనిచ్చిన.. ప్రభుత్వం అదే దిశగా అడుగులు వేస్తు న్నది. ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం, పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక అంశాల మీద దృష్టి సారించింది. అయితే అంతకు మించిన అవలక్ష ణాలు బయటపడడం ప్రజల్లో ఉన్న భరోసాను కోల్పోతోంది. ప్రధానంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష పత్రాల లీకేజీ, గతంలో ఇంటర్ పరీక్షల విధానం, ధరణి సమస్యలు, ప్రాజెక్టుల నిర్వాసితుల పట్ల నిరంకుశ వైఖరి వంటివన్నీ ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్ల తీవ్ర ఆగ్రహం ఉంది. ఇవన్నీకూడా కావాలని చేస వుండకపోవచ్చు. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని ప్రతి ఫలిస్తోంది. ఇలాంటి సందర్భాల్లో కఠినంగా వ్యవహరిం చిన ధాఖలాలు లేవు. అందుకే ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది. దీనిని ఎలా అధిగమిస్తామన్నది ఆలోచించుకోవాలి. నిజానికి సిఎం కెసిఆర్ ప్రభుత్వం ..ఉన్న ఆదాయంలో అన్ని వర్గాల, అన్ని రంగాల అభివృద్ధికి పెద్దపీట వేసి ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అద్దం పట్టింది. సంక్షేమ పథకాల రూపకల్పనలో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది. రాష్ట్రంలో అమలు చేయని సంక్షేమ పథకమంటూ లేదు. ఏయే వర్గాలకు ఏయే పథకాలు అవసరమో అన్నింటినీ గుర్తించి వాటిని దశలవారీగా అర్హులకు అందిస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ శ్రేయోరాజ్య స్ఫూర్తిని చాటుతు న్నారు. తెలంగాణ ఏర్పడక ముందున్న పరిస్థితులను పోలిస్తే గతంలో కన్నా మెరుగైన విధంగానే అభివృద్ధి, సంక్షేమం కోసం తీవ్రంగా కసరత్తు జరుగు తోందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇవన్నీ చూస్తున్న వారు ఏ ఒక్క అంశంలో అయినా ఫలానా మంచి పని చేశారని అనలేకపోతున్నారు. మంచిని మంచిగా..చెడును చెడుగా చూడాలన్న భావన రాజకీయ పార్టీల్లో కానరావడం లేదు. అభివృద్ధి సంక్షేమాలకు సమప్రాధాన్యమిస్తూ ముందుకుపోతున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని ఆచరణలో ప్రతిఫలించింది. కరోనా కష్ట కాలంలో, ఆదాయ వనరులు పడిపోయిన పరిస్థితుల్లో కూడా మున్నెన్నడూ లేనిస్థాయిలో ప్రజలకు అండగా ప్రభుత్వం నిలిచింది. వార్షిక బడ్జెట్‌లో నిర్దిష్ట లక్ష్యాల సాధన, అవసరాల ప్రాతిపదికన కేటాయింపు అడు గడుగునా కనిపిస్తున్నది. రాష్ట్రంలో ప్రధాన ఆదాయ వనరైన వ్యవసాయరంగానికి సర్కార్ పెద్దపీట వేసింది.



యంత్రాల అభివృద్ధికి, ఆధుని కీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించింది. ప్రధానంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారు. అలాగే మౌళిక వసతుల కల్పనకు కూడా పెద్దపీట వేశారు. రాష్ట్ర అవతరణ నుంచి మౌలిక వస తుల కల్పనకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం సుస్థిరాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నది. నిధుల కేటాయింపుల్లో సర్వజన సంక్షేమం కనిపిస్తున్నది. గ్రామీణ ఆర్థిక వికాసం లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమాలను ప్రోత్స హించేదిగా కార్యాక్రమాలు ఉంటున్నాయి. కులవృత్తు లను ఎంతగా ప్రోత్సహిస్తే అంతగా గ్రామాలు మళ్లీ జవసత్వాలను సాధించు కుంటాయి. అలాగే వివిధ సామాజిక వర్గాల అభ్యున్నతికి భారీగా నిధులు పెరిగాయి. రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా కోసం నిధులు పెంచుతూనే ఉన్నారు. విద్య, వైద్య రంగాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే ప్రయత్నం కనిపిస్తున్నది. ఆస్పత్రుల అభివృద్ధి కొత్త సూపర్ స్పెషాల్టీల నిర్మిణం మార్పును గమనించ వచ్చు. పాఠశాల, ఉన్నత విద్యకోసం నిధుల కేటాయింపులు పెరిగాయి. మూసీ సుందరీకరణ, మెట్రో రైలు, రీజినల్ రింగ్‌రోడ్‌లాంటి వాటికి ప్రాధాన్యమిస్తూనే రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన వరంగల్, ఖమ్మం తదితర కార్పొ రేషన్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులను కేటాయిం చారు. అభివృద్ధి వికేంద్రీకరణకు తగిన ప్రాధాన్యం లభించింది. సమాజంలోని అన్నివర్గాల సంక్షేమం పట్ల ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహ రిస్తున్నదనడానికి చేపట్టిన కార్యక్రమాలను నిదర్శనంగా చూడాలి. వెనుకబడిన, నిమ్న వర్గాల అభ్యున్న తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నది. మహిళలకు వడ్డీలేని రుణాలు మొదలు బీసీలు, ఎంబీసీల కోసం భారీగా నిధులు కేటాయిస్తోంది. బలహీన వర్గాల ఆత్మగౌరవ ప్రతీకలుగా ఆయా వర్గాలపేరిట ఆత్మగౌరవ భవనాల నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం వారి సంక్షేమం కోసం మరిన్ని కేటాయింపులు చేసింది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం పెద్దమొత్తంలో నిధులు పెరిగాయి. ప్రత్యేకంగా దళితుల కోసం సీఎం కెసిఆర్ దళిత్ ఎంపవర్ మెంట్ పథకానికి రూపకల్పన చేసింది. సమస్త వర్గాల సమున్నత అభివృద్ధికోసం అవసర మైన నిధులతో అభివృద్ధి ప్రణాళికను రూపొందించారు. ఇకపోతే రైతులకు ప్రాధాన్యమిస్తూ ప్రభుత్వం పలు కార్యక్రమాలను చేపట్టింది. రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యమిచ్చింది. ప్రభుత్వం ప్రతిసారీ సాగునీటి పారుదల రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నది. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాల్లో పారిశ్రామిక రంగం తిరోగమనంలో ఉంటే మన రాష్ట్రంలో మాత్రం పురోగమనంలో ఉండటానికి ఏకైక కారణం మంత్రి కేసీఆర్ చూపిస్తున్న చొరవే కారణంగా చూడాలి. ప్రభుత్వం బర్రెల పంపిణీ పథకంతో సత్ఫలితాలు సాధించింది. వృద్ధులు, వితంతువులు, చేనేత, కల్లుగీత కార్మికులు, వికలాంగులకు సంక్షేమ పథకాల అమలు ద్వారా ఆపన్నహస్తం అందిస్తున్నది. మొత్తంగా అభివృద్ధికి వెనకడుగు వేసేది లేదని నిరూపించుకునేలా కార్యక్రమా లకు శ్రీకారం చుట్టడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చూడాలి. ఇది ఏ ఇతర రాష్ట్రంతో పోల్చి చూసినా ఎక్కువే అని చెప్పాలి. అభివృద్ధి కళ్లకు కనిపించేలా కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం తనపై వస్తున్న ఆరోపణలపై నిజాయితీగా స్పందించాలి. పేపర్ లీకేజ్ కావచ్చు..ధరణి సమస్యలు కావచ్చు.. నిజాయితీని ప్రదర్శిస్తే ప్రజల్లో మరింత భరోసా పెరుగుతుంది. అన్యాయాలపై ఉక్కు పాదం మోపాలి. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలిచిందన్న భావన వచ్చేలా కృషి జరగాలి. అవినీతి మరకలను కడుక్కునే ప్రయత్నాలు చేయాలి. అప్పుడే బిఆర్ఎస్ ప్రయత్నాలకు ప్రజలు అండగా ఉంటారు.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## మొలకలు

ఒక బడిలో మహేష్ అనే విద్యార్థి ఉండేవాడు. అతడు ఆరవ తరగతి చదువుచున్నాడు. అతడు తన పుట్టిన రోజున చాక్లెట్స్ పంచడానికి బదులు తన గురువు చెప్పినట్లు రెండు గింజలను వేరు వేరు చోట మట్టిలో పాతాడు.

మధ్యాహ్నం పూట అన్నం తినేటప్పుడు రోజూ కొన్ని నీళ్లు పోశాడు . నాలుగు రోజుల తర్వాత మట్టి నుండి ఆ గింజలు మొలకలుగా భూమి పైకి వచ్చాయి.



ఒక రోజున పక్క పక్కనే మొలిచిన ఆ మొలకలు ఒకదానితో ఒకటి ఇలా మాట్లాడుకున్నాయి. " మనం మట్టిలో నుండి పుట్టినం. మొలకెత్తి మొక్కలుగా,వృక్షాలుగా మారి జీవరాశులకు ఉపయోగపడేలా మన జీవితాన్ని సార్థకం చేసుకోవాలి అంది" మొదటి గింజ నుండి మొలకెత్తిన మొలక. అప్పుడు రెండవ గింజ నుండి మొలకెత్తిన మొలక " అబ్బా నీకు ఎప్పుడూ తొందరే. మొలకెత్తినప్పటి నుండి ఎన్ని కష్టాలు ఉంటాయో నీకు తెలుసా? లేతగా ఉన్నప్పుడు పశువులు, మేకలు మనల్ని తింటాయి. కొద్దిగా పెద్దయితే మనుషులు తమ అవసరాల కొరకు కొమ్మలు నరుకు తారు.

బాధపెట్టి కాయలు పండ్లు,తెంపుతారు. పిల్లలు రాళ్లతో కొడతారు. ఇలా ఎన్నో బాధలు పడాల్సి వస్తుంది. వాటిని నేను భరించలేను. పెరగకుండా భూమిని అంటిపెట్టుకుంట"అంది.

ఓపికగా విన్న మొదటి గింజ మొలక "గింజ విత్తనంగా మొలకెత్తడం ప్రకృతి ధర్మం. అది సృష్టి రహస్యం. దాన్ని కాదనలేం. పైగా మన బాధ్యత కూడ. మన దగ్గరికి వచ్చి ఆకలి తీర్చుకొని సేద తీర్చుకునే జీవరాసులకు ఉపయోగపడడం అనేది గొప్ప అవకాశం. ఇతరులకు సహాయ పడడం ద్వారా కలిగే ఆనందం అంత ఇంత కాదు. అవకాశం అందరికీ రాదు. నేను మాత్రం పెరిగితీరుతాను" అని తేల్చి చెప్పింది.

చెబితే వినకుంటే చెడేవు... కోరి కష్టాలు తెచ్చుకుంటనంటే నేను మాత్రం ఏం చేస్తాను. అంతా నీ కర్మ. " అని రెండో మొలక వెటకారంగా చెప్పి పెరగడం మానేసింది.

అలా కొద్ది రోజులు గడిచాక మొదటి మొలక పెరిగి లేత ఆకులతో ఆకర్షనీయంగా తయారయింది. "ఆహా! ప్రకృతి ఎంత బాగుంది. ఇంకా పెద్దగా పెరిగితే పచ్చదనం ఎంత బాగుంటుందో" అని భూగర్భం నుండి పుట్టుకొచ్చిన మొదటి మొలక మనసులో అనుకుని పెరగడం ప్రారంభించింది. ఆ మొక్కను చూసిన విద్యార్థి ముచ్చటపడి రక్షణ కవచంగా ట్రీ గార్డ్ ఏర్పాటు చేశాడు. నిత్యం నీళ్ళు పోయడమే కాకుండా సరైన ఎరువులు అందించాడు.

పెరగకుండా ఉన్న రెండో గింజ మొలకను పట్టించుకోలేదు. ఒక రోజున కోడి తన పిల్లలతో ఆహారం కోసం వెతుకుతూ కాళ్లతో,ముక్కుతో మట్టిని తొవ్వాయి. గింజ తో సహా మొలక ఊడి రాగ కోడి తినేసింది. పురిటిలోనే తన బతుకు జీవితం అయిపోయింది.

మొదటి మొలక వృక్షంగా మారి ఆహారంగా, నీడగా ఆవాసంగా సకల జీవరాశులకు ఉపయోగపడుతూ తన జీవితాన్ని ధన్యం చేసుకుంది. ఈ విషయాన్ని గమనించిన రెండో గింజ మొలక ""తన స్నేహితుడు చెప్పిన మాట వింటే నాకు ఈ గతి పట్టేది కాదు. పెరగకుండా ఉన్న నాకు తగిన శాస్తే జరిగింది " అని మనసులో అనుకుంటూ కుమిలిపోయింది. జీవితం ఇతరులకు ఉపయోగపడడంలోనే ఆనందం ఉంటుందని గ్రహించింది.


తాను పెట్టిన మొలక వృక్షంగా మారి అందరికీ అక్కరకొచ్చినందుకు, ఆ తరువాతి కాలంలో పాఠశాల విద్యార్థి, ఎంతో సంతోషం పడ్డాడు.

– కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి
9441561655

# కళాప్రపూర్ణుడు నటరాజ రామకృష్ణ

### మార్చి 21... నటరాజ రామకృష్ణ జయంతి

నాట్యాన్నే జీవిత సర్వస్వంగా చేసుకొని కళకే అంకితమై, బ్రహ్మచారిగానే ఉండిపోయి, ఆరు దశాబ్దాలుగా కళామతల్లికి విశేష సేవలందించి, ప్రాచీన సాంప్రదాయ నాట్య కళా రీతులను దశదిశలా వ్యాపింప జేసిన కళాదిగ్గజం రామకృష్ణ. కాకతీయుల కాలంలో కనుమరు గయిన తెలంగాణ నృత్య విశేషం 'పేరిణి' శివతాండవ నృత్యాన్ని పునరుజ్జీవింప చేసి, అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిన



నాట్యగురువు ఆయన. తెలుగు వారి ప్రాచీన నాట్యకళా రీతులకు తిరిగి జీవంపోసి... ఆరు దశాబ్దాలుగా నాట్య కళా రీతులను దేశ విదేశాలలో ప్రదర్శింప చేసిన మహా నాట్యాచార్యుడు, భరత కళాప్రపూర్ణ, పద్మశ్రీ డాక్టర్ నటరాజ రామకృష్ణ.

నటరాజ రామకృష్ణ ఇండోనేషియా లోని బాలి ద్వీపంలో భారత్ నుంచి వెళ్ళిన కుటుంబంలో మార్చి 21, 1923న జన్మించారు. చిన్న వయస్సు లోనే తల్లి మరణించగా, ఆ తర్వాత కుటుంబం భారతదేశానికి తిరిగి వచ్చింది. చిన్నవయస్సు నుంచే రామకృష్ణ సాంప్రదాయ నృత్యాలపై మక్కువ చూపించారు. ఆయన తనలోని కళాతృష్ణ అన్వేషణలో మీనాక్షి సుందరం పిళ్ళై, వేదాంతం లక్ష్మీనారాయణ శాస్త్రి, శ్రీమతి నాయుడుపేట రాజమ్మ, పెండెల సత్యభామ లాంటి మహామహులైన ఉద్దండ కళా గురువులను కలుసుకొని వారి నుండి ఎన్నో నాట్యరీతుల్ని నేర్చుకున్నారు. కాకతీయుల కాలం నాటి నృత్యం పేరిణి శివ తాండవంను రామకృష్ణ వెలుగు లోకి తెచ్చారు. నవ జనార్ధన పారిజాతం అనే నాట్య ప్రక్రియను సృష్టించారు.

ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాల పురోగతికై 'నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం' సంస్థను నెలకొల్పారు. హైదరాబాదు లోని తారామతి, ప్రేమావతి మందిరాలను బాగు చేయించారు. భరతనాట్యం, కూచిపూడి లాంటి భారతీయ నృత్య సంప్రదాయాలను ఆకళింపు చేసుకొని తెలుగువారి సంస్కృతికి దర్పణమైన ఆంధ్ర నాట్యాన్ని పునరుద్ధరించి ప్రపంచ వ్యాప్తంగా బహుళ ప్రచారం చేసిన కళాకారుడిగా రామకృష్ణ పేరుపొందారు. దేవదాసీల నృత్య రీతులను నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం పేరుతో సుస్థితం చేశారు. 15 సం.ల వయస్సులోనే నాట్య గ్రంథాలు వ్రాయడం మొదలుపెట్టి మొత్తం 41 గ్రంథాలు పూర్తిచేశారు. ప్రధానంగా 10వ శతాబ్దంలోని కాకతీయ సామ్రాజ్య కాలంలో, మగవారు నాట్యం చేసే పేరిణి శివతాండవ నృత్యాన్ని పునర్జీవింప చేసి, ఎందరికో శిక్షణ ఇచ్చి, ప్రాచీన నాట్య కళను తిరిగి వందలాది ప్రద ర్శనలు ఇప్పించి నాట్య కళకు ఎనలేని సేవలు అందించిన కళాతపస్వి రామకృష్ణ.

వేంకటేశ్వర కల్యాణం, కుమార సంభవం, మేఘ సందేశం వంటి నాట్య ప్రదర్శనలు ఆయనకు ఎంతో పేరు తెచ్చాయి. ఉజ్జయినిలో ప్రదర్శింప బడిన కుమార సంభవానికి స్వర్ణకలశం లభించింది. నటరాజ రామకృష్ణ వ్రాసిన 40కి పైగా పుస్తకాలలో ఆరింటికి భారత ప్రభుత్వ పురస్కారం లభించింది. వాటిలో దాక్షిణాత్యుల నాట్యకళాచరిత్ర, ఆంధ్రులు – నాట్యకళారీతులు వంటివి ప్రసిద్ధ గ్రంథాలు. దక్షిణ భారత నృత్య రీతుల, నర్తన బాల, డ్యాన్సింగ్ బెల్స్ పుస్తకాలకు కేంద్ర, రాష్ట్ర పురస్కారాలు కూడా లభించాయి. డ్యాన్సింగ్ బెల్స్ ఇంగ్లీష్ రచన స్వర్గీయ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆయన సమ్మతితో అంకితమివ్వటం మధురమైన స్మృతిగా రామకృష్ణ భావించేవారు.


1979లో భారతకళా సవ్యసాచి బిరుదు పశ్చిమ గోదావరి జిల్లా కళాకారుల సంఘం ద్వారా పొందారు. కళాప్రపూర్ణ బిరుదు 1981లో ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి, కళాసరస్వతి బిరుదు 1982లో హైదరాబాదులోని కళావేదిక ద్వారా ఇవ్వబడ్డాయి. దక్షిణ భారతపు ఉత్తమ నాట్యాచార్యుడుగా 1984లో కేంద్ర సంగీత నాటక అకాడమీ ద్వారా ఇవ్వబడింది. 1986 లో ఎల్.వి.ఆర్. ట్రస్ట్, మద్రాసు నుండి – పేరిణీ శివతాండవంపై పరిశోధనకుగాను ఉత్తమ పరిశోధకునిగా పురస్కారం అందుకున్నారు. 1980 శ్రీశైలం దేవస్థానం తరపున ఆస్థాన నాట్యాచార్యునిగా ఉన్నారు. అలాగే 1980 సంవత్సరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన ఆస్థాన నాట్యాచార్యునిగా వ్యవహరించారు. 1985 లో ఆంధ్రప్రదేశ్ కళాప్రేమికులు ఆయనకు స్వర్ణకిరీటాన్ని బహూకరించారు. 1991లో శ్రీ రాజాలక్ష్మీ పురస్కారం,95లో రాజీవ్‌గాంధీ ఫౌండేషన్ అవార్డ్ మరియు భారత ప్రభుత్వంచే పద్మశ్రీ పురస్కారం అందుకున్నారు. 1999లో కళాసాగర్ అవార్డ్ అందుకున్నారు. 2000 సంవత్సరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం తరపున విశిష్ట పురస్కారం అందుకున్నారు. నాట్య కళకు అంతర్జాతీయ ఖ్యాతి తెచ్చిపెట్టిన రామకృష్ణ. జూన్ 7, 2011న హైదరాబాదులో మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# ప్రజలకు భరోసా ఇవ్వాలి

అదానీ వ్యవహారం ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై ఎంత మాత్రం ఉండదని రిజర్వు బ్యాంకు గవర్నర్ శక్తికాంత్ దాస్ చేసిన ప్రకటన మదుపర్లలో మరింత ఆత్మ విశ్వాసాన్ని కలిగిస్తుందా?.. హిండెన్ బర్గ్ నివేది కతో అదానీ షేర్లు కుప్పకూలి ఇన్వెస్టర్లలో నిరాశా నిస్పృహలు చోటు చేసుకున్న తరుణంలో అదానీ తమ షేర్ల విలువలను నిలబెట్టడానికి తీసుకున్న చర్యలు సత్ఫలితాలని స్తున్నాయా? రెండు రోజులుగా నష్టాలను





చవి చూసిన మార్కెట్లు కోలుకుంటున్నప్పటికీ మదుపర్లలో ఆశలు చిగురించడం లేదు. స్టాక్ మార్కెట్ లో పరిస్థితి బుధ వారం నాడు కొంత మేరకు ఆశావహం గా కనిపించింది.

సరిగ్గా ఇదే తరుణంలోనే శక్తికాంత్ దాస్ భారత ఆర్థిక వ్యవస్థ ఇలాంటి ఆటు పోట్లను ఎదుర్కోగల స్థితిస్థాప కత్వాన్ని కలిగి ఉందంటూ ప్రకటించారు.మన దేశంలో బ్యాంకు కుంభకోణాలు కొత్త కాదు.అలనాడు ముంద్రా కుంభ కోణం నుంచి హర్షద్ మెహతా స్టాక్ మార్కెట్ కుంభ కోణం వరకూ వరుసపెట్టి జాబితా విప్పితే బ్యాంకులను బురిడీ కొట్టించడంలో మన వాణిజ్య వేత్తలు,కార్పొరేట్ ప్రముఖులు ఎంతో ప్రావీణ్యాన్ని కలిగి ఉన్నారనే విషయం స్పష్టం అవుతుంది.అదానీ వ్యవహారం గురించి ప్రతిపక్షాలు లేవదీసినప్రశ్నలకు ప్రధానమంత్రి నరేంద్రమోడీ సూటిగా సమాధాన మివ్వకుండా యూపీఏ పదేళ్ల పాలనలో చోటు చేసుకున్న కుంభ కోణాల గురించి ఏకరవు పెట్టడం సమస్యను పక్కదారి పట్టించడమే. అదానీ సంస్థల్లో స్టేట్‌బ్యాంకు,జీవిత భీమా సంస్థ భారీగా పెట్టుబడులు పెట్టడం గురించి అడి గిన ప్రధాని ఏవేవో చెప్పు కుని పోవడం ఎంత వరకు సబబు? మన ఆర్థిక వ్యవస్థ బలో ?పేతమైనదన్న శక్తి కాంత్ దాస్ స్పష్టీకరణలో ఆవ గింజంతైనా అసత్యం లేదు. 2008లో అంతర్జాతీ యంగా ఆర్థిక మాంద్యం సంభవించినప్పుడు,కరోనా కాలంలో మన ఆర్థిక వ్య వస్థ ఆటుపోట్లను ఎదుర్కొని నిలబడింది. పేదవాడికి వంద రూపాయిలు అప్పివ్వ డానికి ఎన్నో ఆంక్షలు పెట్టే బ్యాంకులు కార్పొరేట్ రంగా నికి వేల కోట్ల రూపాయిల రుణాలు ఎలా ఇస్తున్నా యన్న ప్రశ్న ఇలాంటి కుంభకోణాలు బయటపడిన ప్పుడల్లా సామాన్యులను వేధిస్తోంది. పార్టీలు వేరైనా, ప్రభు త్వాలు మారినా ప్రభుత్వాలు పెద్దలకే తప్ప పేదలకు ఏమాత్రం తోడ్పడటం లేదన్నది తిరుగులేని వాస్తవం. ప్రభుత్వ విధానాలు అలా ఉన్నప్పుడు బ్యాంకులు మాత్రం ఏం చేస్తాయి? ప్ర ధాని పేర్కొన్నట్టు యూపీఏ హయాంలో స్పెక్ట్రమ్,బొగ్గు కుంభకోణాల నిందితులకు ఇప్పటి వరకూ శిక్షలు పడలేదు.అనుమానంపై జైళ్ళలో ఉంచారే తప్ప ఎవరు దోషులో నిగ్గు తేల్చలేదు.

ఇప్పుడు కూడా ఎవరు బాధ్యులో నిగ్గు తేల్చాలని ప్రతిపక్షాలు పట్టు బడుతున్నాయి,ఆ నాటి కుంభకోణాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)ని నియమించాలని ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ డిమాండ్ చేసినట్టుగానే, ఇప్పు డు అదానీ షేర్ల వ్యవహారంపై నిజాలు నిగ్గు తేల్చడానికి జేపీసీని నియమించాలని డిమాండ్ చేస్తున్నాయి. పార్ల మెంటు ఉభయ సభల్లో గడిచిన మూడు నాలుగు రోజుల నుంచి ఒక్క అంశాన్ని కూడా చర్చించకుండా సభలు వాయిదా పడుతున్నాయి. ఆనాడు స్పెక్ట్రమ్,బొగ్గు కుంభకోణాల విషయాలపై ప్రతిపక్షాలు ఆందోళన చేసినప్పుడు ఇదే పరిస్థితినెలకొంది.అంతిమంగా ,ప్రభు త్వాలు మారినా కుంభకోణాలు మాత్రం యథాతథంగా కొనసాగుతూనే ఉన్నాయి. ప్రజల డిమాండ్లు అరణ్య రోదనగానే మిగిలి పోతోంది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా కొద్ది రోజుల క్రితం ఇదే మాదిరిగా మన ఆర్థిక వ్యవస్థ పటిష్టత గురించి ప్రకటన చేశారు. బ్యాంకుల్లో కుంభకోణాలను అదుపు చేయడానికి రెగ్యు లేటర్లు ఉన్నాయని ఆమె అన్నారు.సెబీని ఉద్దేశించి ఆమె ఆ ప్రకటన చేసి ఉంటారు.అయితే, అదానీ సెబీని కూడా బురిడీ కొట్టిం చినట్టు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

ఒక్క సెబీ మాత్రమే కాకుండా అంతకుముందు ఉన్న నియం త్రణ సంస్థలు సైతం కుంభకోణాల సూత్రధారుల చేతు ల్లో మోసానికి గురై న సంగతి మనకు తెలుసు.మనీ ల్యాం డరింగ్ పేరిట ఇప్పుడు నమోదు చేస్తున్న కేసుల మాది రిగానే విదేశీ మారకద్రవ్య దుర్వినియోగ చట్టాన్ని ఉల్లం ఘించే వారిపై కఠినచర్యలు తీసుకోవడానికి చట్టం ఉండేది.కానీ, అధికారంలో ఉన్న నాయకులు ఆ చట్టాన్ని అస్మదీయులకు వర్తింపజేయ కుండా కవచంలా కాపాడి న ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.ప్రధానమంత్రిపై ప్రతిప క్షాలు నేరుగా దాడి చేయడం కన్నా, వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దేట్టు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.ప్రజల సొమ్ము వృధా కాకుండా చూడాలి. ఆరోపణలు, ప్రత్యా రోపణల వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదు.

ఈ విషయం దశాబ్దాల చరిత్ర రుజువు చేస్తోంది.కనుక ఇప్ప టికైనా పరిస్థితిలో మార్పు రావాలన్న చిత్తశుద్ధి ఇరు పక్షాలు కలిసి పని చేయాలని ప్రజలు కోరుకుంటు న్నారు.ప్రజలకు భరోసా ఇవ్వడం ముఖ్యం.

## మత్స్యకారుల్లో ఆర్థికాభివృద్ధిపై

# చిగురిస్తున్న ఆశలు

ఏటికి ఎదురీదుతూ నీటిపై కష్టాల జీవనం సాగిస్తున్న మత్స్యకారుల్లో ఆర్థికాభివృద్ధి పై ఆశలు చిగురిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నీలివిప్లవానికి నాంది పలుకుతూ ప్రాజెక్టులు, చెరువుల్లో చేపల పెంపకానికి శ్రీకారం చుట్టింది. ఇదే క్రమంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా డిమాండ్‌కు అనుగుణంగా పంటల సాగును వర్గీకరించింది. దేశంలో 728 జిల్లాలను వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధకం, కోళ్ల పరిశ్రమ, చేపలు, పాలు, ఇతర సముద్ర ఉత్పత్తులకు అనువైనవిగా వర్గీకరించింది. తెలంగాణ జిల్లాలోని 33 జిల్లాల్లో 12 పంటలపై దృష్టి సారించాలని కేంద్రం ప్రతిపాదించింది. అందులో రాజన్న సిరిసిల్ల జిల్లాను చేపల ఉత్పత్తికి అనువైనదిగా కేంద్రం గుర్తించింది. గతంలో ఎప్పుడూ నీటి ఇబ్బందులతో ఏడారిగా కనిపించే జిల్లా కాళేశ్వరం జలాలతో జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర మిడ్ మానేరు ప్రాజెక్టుతో పాటు ఎగువ మానేరు ప్రాజెక్టుతో పాటు 402 చెరువుల్లో ఇప్పటికే చేపల ఉత్పత్తి జరుగుతుండగా తాజాగా అన్నపూర్ణ ప్రాజెక్ట్ కూడా సిద్ధమయ్యింది. చేపల పెంపకం ద్వారా నీలి విప్లవం సాధించడానికి అనువుగా జిల్లా మారిందని చెప్పుకోవచ్చు.ఈ క్రమంలో కేంద్రప్రభుత్వం చేపల పెంపకానికి ప్రోత్సాహాన్ని అందిస్తూ జిల్లాను ఎంపిక చేయడంతో మత్స్యకారుల్లో హర్షం వ్యక్తం అవుతోంది. జిల్లా మత్స్య పరిశ్రమ అభివృద్ధి కోసం ఈ ఆర్థిక సంవత్సరం వర్షాకాలంలో రాష్ట్ర ప్రభుత్వం వందశాతం రాయితీతో చేపపిల్లలను సరఫరా చేసి దిగుబడిని పెంచింది. జిల్లా వ్యాప్తంగా రెండు ప్రాజెక్టులు, 402 చెరువులు ఉన్నాయి. మత్స్య శాఖ పరిధిలో 90 చెరువులు, గ్రామ పంచాయతీల పరిధిలో 310 చెరువులు, శ్రీ రాజరాజేశ్వర మిడ్‌మానేరు, ఎగువ మానేరు జలాశయాలు ఉన్నాయి. వీటికి తోడు అన్నపూర్ణ అనంతగిరి ప్రాజెక్ట్ కూడా ఈ సారి అందుబాటులోకి వచ్చింది. 2020–21 ఆర్థిక సంవత్సరంలోని వర్షాకాలంలో 1.22 కోట్ల చేప పిల్లలను చెరువుల్లో వదలాలని లక్ష్యంగా పెట్టుకొని 362 చెరువులు, కుంటల్లో 1.15 కోట్ల చేప పిల్లలను వదిలారు. మిడ్ మానేరు ప్రాజెక్టులో 14.25 లక్షలకు గాను 10.76 లక్షల రొయ్య పిల్లలను వదిలారు. ఎగువ మానేరు ప్రాజెక్టులో 2.63 లక్షలు, కరణం చెరవులో 20 వేలు, వేములవాడ గుడి చెరువులో 16,800 రొయ్య పిల్లలను వదలడానికి ఈ



సంవత్సరం ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జిల్లాలో 90 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఉండగా అందులో 5,538 మంది సభ్యులు ఉన్నారు. రెండు మహిళా సంఘాలు, ఒకటి ప్రాథమిక మత్స్య మార్కెటింగ్ సొసైటీ ఉంది. దీంతో పాటు ఔత్సాహిక రైతులకు చేపల చెరువును నిర్మించి పెంపకానికి సబ్సిడీని కూడా అందిస్తోంది. చందుర్తి మండల ఎన్గల్‌లో నీలి విప్లవంలో భాగం ముగ్గురు చేపల చెరువుకు దరఖాస్తు చేసుకోగా ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మత్స్య కార్మికుల కమ్యూనిటీహాళ్లు, కిసాన్ క్రెడిట్ కార్డులను కూడా అందిస్తున్నారు. ప్రభుత్వం చేయూతను అందిస్తుండ డంతో ఉపాధిలో మార్పులు కనిపిస్తున్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతలతో గోదావరి జలాలతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మిడ్ మానేరుతో పాటు చెరువులు జలకళతో ఉట్టిపడుతున్నాయి. మత్స్యశాఖ సబ్సిడీపై చేపపిల్లలను చెరువుల్లో వదలడం, సమీకృత మత్స్య అభివృద్ధి పథకం ద్వారా రుణాలు, వాహనాలు అందిస్తూ వ్యాపారానికి ఊతం ఇస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తోడుకావడంతో మరింత ముందుకు సాగుతారని ఆర్థిక మార్పు వస్తుందని భావిస్తున్నారు.0

# శ్మశానవాటికలకు ప్రాధాన్యం

**హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు):** గ్రామాల్లో శ్మశాన వాటికలను నిర్మిస్తున్నామని, గతంలో ఎప్పుడూ ఇలా చర్యలు తీసుకోలేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తెలిపారు. శ్మశానవాటికలు ఏర్పాటు చేసే ప్రాంతాల్లో టాయిలెట్లు నిర్మాణం జరుగుతుందని తెలిపారు.



అయితే ప్రధాన సమస్య భూసేకరణ అని, ప్రభుత్వ స్థలాలతో పాటు అసైన్డ్ ల్యాండ్స్ నిరుపయోగంగా ఉన్న చోట నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. సంబంధిత మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసి ల్యాండ్ సమస్యను అధిగమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. శిఖం భూముల్లో శ్మశాన వాటికల నిర్మాణానికి సంబంధించి పరిశీలన చేస్తున్నాం. వానకాలం శిఖం భూముల్లో నీరు నిల్వ అయ్యే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలును బట్టి నిర్మాణం చేపడుతామన్నారు. శ్మశాన వాటికల నిర్మాణానికి సంబంధించి సమగ్ర చర్చ చేపట్టి వీలైనంత త్వరగా సమస్యలను అధిగమిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేస్తా

**నిజామాబాద్,మార్చి20(ప్రజామంటలు):** రాష్ట్రంలో బీజేపీకి కొత్త బలం చేకూరుతోందని,బండి సంజయ్ అధ్యక్షతన పార్టీని జిల్లాలో విస్తరిస్తామని భారతీయ జనతా యువమోర్చా జిల్లా అధ్యక్షుడు న్యాలం రాజు అన్నారు. తెలంగాణలో బీజేపీ గ్రామస్థాయిలో పార్టీ బలోపేతమవుతోందన్నారు. బిఆర్ఎస్ పాలనపై ప్రజలు విముఖత చూపుతున్నారని, రాబోయే రోజుల్లో నేతలు టిఆర్ఎస్‌కు రాంరాం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కుటుంబ పాలనపట్ల ప్రజల్లో తీవ్ర



నిరాశ ఏర్పడిందన్నారు. రాజ్యాంగం గురించి సిఎం లాంటి వ్యక్తికి తెలియదా అని ప్రశ్నించారు. బీజేపీకి ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందన్నారు. క్రమశిక్షణతో కూడిన పార్టీగా బీజేపీకి గుర్తింపు ఉందని చెప్పారు. బడుగు, బలహీన వర్గాల పార్టీగా బీజేపీ ప్రజల మనసుల్లోకి వెళ్లిందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రజల ఆదరణ పెరిగిందని అన్నారు. దేశంలో దళిత సామాజిక వర్గాలకు బీజేపీ పెద్దపీట వేస్తోందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడిగా జిల్లాలో పార్టీ బలోపేతానకి కృషి చేస్తానని తెలిపారు. బిఆర్ఎస్ సెక్యులర్ పార్టీ అయితే ఎంఐఎంతో ఎందుకు జతకడుతతందని అన్నారు. ఎంపి ఎన్నికల్లో నిజామాబాద్ ప్రజలు తిరస్కరిస్తే, దొడ్డి దారిన కవితను మండలికి పంపారని అన్నారు. కవిల లిక్కర్ స్కామ్‌పై ఎందుకు నోరు మెదపడం లేదన్నారు.

# కరోనాపై మళ్లీ ఆందోళనలు

**నల్లగొండ,మార్చి19(ప్రజామంటలు):** ప్రపంచాన్ని వణికిస్తున్న కరోనా వైరస్‌పై మరోమారు విస్తరించిందన్న వార్తలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం యుద్ధం ప్రకటించి వ్యాక్సినేషన్‌ను పూర్తి చేసింది. పిల్లలకు కూడా వ్యాక్సిన్ ప్రారంభం అయ్యింది. ఈ నేపథ్యంలో ఆ దిశగా వైద్య ఆరోగ్యశాఖ యంత్రాంగం అప్రమత్తమైంది. వ్యాధి నివారణను దృష్టిలో పెట్టుకుని అనుమానితులను గుర్తించి భయాన్ని పోగొట్టేందుకు ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎప్పటికప్పుడు అధికారులతో సంప్రదించి ఆరా తీస్తున్నారు. నల్లగొండ, నార్కట్‌పల్లిలో వైద్య కళాశాలలు ఉండటంతో వైద్య విద్యార్థుల సహకారంతో అనుమానితులను పర్యవేక్షించనున్నారు.

# కరోనాకు అప్రమత్తతే మందు

### జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిక

**కామారెడ్డి,మార్చి20(ప్రజామంటలు):** కరోనా వైరసకు వ్యాక్సిన్ లేనందున అవగహన ఒక్కటే నివారణకు మార్గం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు అన్నారు. కరోనా వ్యాధికి వ్యాక్సిన్ అందుబాటులోకి రావడంతో ఇప్పటికే అందరూ తీసుకున్నారని, తీసుకోని వారు ముందుకు రావాలననారు. మరోమారు కరోనా విస్తరించినా మనవద్ద జగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం లేదని అన్నారు. అపోహలతో భయభ్రాంతులకు గురికావొద్దాన్నారు. ఇప్పటికీ భయాలు ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో తిరిగేటప్పుడు అందరూ నోటికి, ముక్కుకు అడ్డంగా మాస్క్‌లు ధరించాలన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఒక చోటికి చేరవద్దన్నారు. చేతులను తరుచు శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు, వృద్ధులు వైర్‌సబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చలి ప్రదేశాల్లో తిరగకుడదన్నారు. విదేశాల నుంచి వచ్చిన వారిని ఇంటికే పరిమితం చేయాలన్నారు.

# ఇసుకదందాపై పోలీసుల నజర్

### దర్యాప్తు చేపట్టిన సిపి రంగనాథ్

**వరంగల్,మార్చి20(ప్రజామంటలు):** వరంగల్‌లో ఇసుక దందా జోరుగా జరుగుతోంది. నకిలీ వేబిల్స్‌తో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న వరంగల్ సీపీ ఏవీ రంగనాథ్ ఇసుక అక్రమ రవాణాపై దర్యాప్తు చేపట్టారు. ఇందులో భాగంగా అక్రమ దందా నడుపుతున్న లారీ ఓనర్లపై కేసు నమోదు చేసి, రవాణాకు పాల్పడిన లారీలను సీజ్ చేశారు. జిల్లాలో ఎక్కడ చూసినా నకిలీ వేబుల్స్ తో అక్రమ ఇసుక రవాణా జరుపుతున్నారని, వాళ్లపై తగిన చర్యలు తీసుకుంటామని సీపీ రంగనాథ్ అన్నారు. దీనికోసం టాస్క్ ఫోర్స్ తో కలిసి



సంయుక్తంగా రైడ్స్ జరుపుతున్నట్లు రంగనాథ్ తెలిపారు. నకిలీ ఇసుక రావాణా వరంగల్ నుంచి పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారని రంగనాథ్ తెలిపారు. దీనివల్ల రాష్ట్రానికి నష్టం ఏర్పడుతుందని వెల్లడించారు. ఫేక్ బిల్స్ తో దందా నడుపుతున్న వాళ్ల ల్యాప్ టాప్స్ స్వాధీనం చేసుకున్నామని, అందులో 15వందలకు పైగా ఫేక్ బిల్స్ ను గుర్తించినట్లు రంగనాథ్ తెలిపారు. ఈ దర్యాప్తును మరింత ముమ్మరం చేసి వీలైనంత మందిని పట్టుకొని ఇసుక దందాని ఆపే ప్రయత్నం చేస్తున్నట్లు రంగనాథ్ వెల్లడించారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్, బిజెపిలకు విమర్శలే లక్ష్యం

### మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్

**హైదరాబాద్,మార్చి20(ప్రజామంటలు):** టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అగ్రతాంబూలం ఇస్తున్నదని, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ అన్నారు. బంగారు తెలంగాణకు భాగ్యనగరాన్ని మణిహారంలా మార్చేందుకు ప్రయత్నిస్తున్నది. మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల, అభివృద్ధి వికేంద్రీకరణ వంటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్షలకు అనుగుణంగా చర్యలు కొనసాగుతున్నాయి. ఇవన్నీ విపక్షాలకు ఎందుకు కానరావడం లేదన్నారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నా, కాంగ్రెస్, బిజెపిలు విమర్శలకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా డబుల్ ఇళు పురోగతిలో ఉన్నాయని, అనేక చోట్ల నిర్మాణాలు శరవేగంగా సాగుతున్నాయని, చాలామంది గృహ ప్రవేశాలు చేశారని అన్నారు. ఇందుకు కనిపిస్తున్న ఇళ్లే నిదర్శనమని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ప్రజల జీవన ప్రమాణాలు పెరిగేలా కేటాయింపులు, వ్యయాలు పెంచిందన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అనేక కార్యక్రమాలు చేపట్టడం దీనికి నిదర్శనమన్నారు. జనాభాలో సగంగా ఉన్న మహిళలకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు చేసి చూపిస్తారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. ప్రగతి బాటలో రహదారుల పాత్ర ఎంతో కీలకమైంది. తెలంగాణ రాష్ట్రంలోని హైవేలు, ప్రధాన రహదారులే కాకుండా గ్రామీణ ప్రాంతాలలోనూ మెరుగైన రోడ్లు నిర్మించేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపుతున్నది. తెలంగాణను అన్ని అంశాల్లోనూ దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దే పనిలో నిమగ్నమై ఉన్నారు. తలపెట్టిన అభివృద్ధి యజ్ఞాన్ని పట్టుదలతో కొనసాగిద్దాం.



సమాజంలో అట్టడుగున్న ఉన్న ఆఖరి వ్యక్తి దాకా ప్రగతి ఫలాలను అందించాలన్న ఆకాంక్ష కెసిఆర్‌లో ఉందన్నారు. అందుకే విమర్శలు చేస్తున్న వారికి ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతున్నారని అన్నారు. కేవలం విమర్శలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్లనే విసిగిపోయిన ప్రజలు రానున్న ఎన్నికల్లో బిజెపి,కాంగ్రెస్ పార్టీలకు తగిన బుద్ధి చెబుతారని తలసాని అన్నారు. బిజెపికి ప్రజలు తగిన రీతిలో సమాధానం ఇస్తున్నారని చెప్పారు.

# కాళేశ్వరం జలాలతో సస్యశ్యామలం

### పారిశ్రామిక హబ్‌గా సిద్దిపేట : ఎమ్మెల్యే

**సిద్దిపేట, మార్చి 20 (ప్రజామంటలు):** రైతులు పండించే పంటల ఆధారంగా వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకురావడానికి మంత్రి తన్నీరు హరీశ్‌రావు కృషి చేస్తున్నట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రాన్ని నలువైపులా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు తరలివస్తే అన్ని ప్రాంతాలు సస్యశ్యామలం అవుతాయన్నారు.

గోదావరి జలాలతో బీడు భూములను సస్య శ్యామలం చేస్తామన్నారు. గౌరవెల్లి రిజర్వాయర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. అలాగే మరోవైపు మిషన్ కాకతీయతో చెరువులను పునరుద్ధరించు కుంటున్నామని అన్నారు. సిద్దిపేట, హన్మకొండ రహదారి వైపు జిల్లా పరిషత్ కార్యాలయం, కోర్టు భవనాలు, రైల్వే స్టేషన్ నిర్మించుకోనున్నట్లు చెప్పారు. ఇకపోతే కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని సూచించారు. జిల్లాను పారిశ్రామిక, సాగునీటి రంగాల్లో అభివృద్ధి పరిచాలన్నదే తమ సంకల్పమని అన్నారు. ఈ ప్రాంత నిరుద్యోగ సమస్యను నిర్మూలించడానికి పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. మిట్టపల్లి, మందపల్లి గ్రామాల శివారుల మధ్యన 300 ఎకరాల్లో ఆగ్రో బేస్డ్ ఇండస్ట్రీ పరిశ్రమను నెలకొల్పనున్నట్లు తెలిపారు. మరిన్ని పరిశ్రమలు తీసుకురావడానికి ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు. పరిశ్రమలు రావాలంటే ముఖ్యంగా భూసేకరణ, నీళ్లు, కరెంట్, రైల్వే లైన్ అవసరమవుతుందని అన్నారు. త్వరలోనే రైల్వేస్టేషన్ కూడా ఏర్పాటు కానున్న నేపథ్యంలో పరిశ్రమల



స్థాపనకు అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. భవిష్యత్‌లో పారిశ్రామిక హబ్‌గా సిద్దిపేట జిల్లా వేదిక కానుందన్నారు. నంగునూరు మండలం నర్మెటలో 140 ఎకరాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ మంజూరైందని తెలిపారు. దుద్దెడ వద్ద 100 ఎకరాల్లో మరో పరిశ్రమ ఏర్పాటు కానుందని, ప్రస్తుతం నిర్మాణమవుతున్న కలెక్టరేట్ కార్యాలయం పక్కనే ఐటీ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. వాతాతవరణ కాలుష్యం పరిశ్రమలను పెద్దఎత్తున తీసుకురావడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

# రైతులకు అండగా కెసిఆర్ సర్కార్

### సమస్యలు ఉంటే దృష్టికి తేవాలి: ఎమ్మెల్యే

**మెదక్,మార్చి20(ప్రజామంటలు):** రైతులకు ఎలాంటి ఆపదలు, సమస్యలు ఎదురొచ్చినా పరిష్కారం కోసం అధికారులు, పాలకుల తమదృష్టికి తేవాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన సిఎం కెసిఆర్ తన చిత్తశుద్దిని చాటిం



పంచాంగాన్ని ఆవిష్కరించిన మెదక్ ఎమ్మెల్యే యం. పద్మా దేవేందర్ రెడ్డి

దన్నారు. రైతుకు ఇచ్చిన హామీ మేరకు పనులు జరుగబోతున్నాయని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలన్నారు. సమస్యలు పరిష్కారం చేసేందుకు ఎప్పడు సిద్ధమేనని అన్నారు. రైతుల సంక్షేమాభివృద్ధికి సర్కారు ఎంతో కృషి చేస్తున్నదని చెప్పారు. రైతులు నష్టపోవద్దనే సదుద్దేశంతో పంటలకు నీరు వదులాలని నిర్ణయించామని అన్నారు. రైతులు తమ సమస్యలపై అధైర్య పడొద్దని ఆయన హితవు చేశారు.. రైతుల సంక్షేమం కోసం సర్కారు కొత్తగా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నట్లు చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కారు చిత్తశుద్ధితో పని చేస్తుందని, రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. రైతుల మేలు కోరి రైతు శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కారు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి, పంటల సాగు, వాటి అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, కావాలనే రాజకీయ దురుద్దేశంతో కాంగ్రెస్ నాయకులు రైతులను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి కోసమే మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. రైతులకు వ్యతిరేక చర్యలకు పాల్పడే వారిని ఎప్పుడు నమ్మొద్దని ఆయన తెలిపారు. రైతుల సంక్షేమం రైతులు బాగుంటనే దేశం సుభిక్షంగా ఉంటుందని, రైతులు సుఖః సంతోషాలతో ఉన్నప్పుడే ఆశించినంత ధాన్యం, పంటల దిగుబడి సమృద్ధిగా వస్తుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తొలిసారిగా రైతుకు బీమా పథకాన్ని తెచ్చారని ఎమ్మెల్యే అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రైతు బీమా పథకం ప్రపంచ చరిత్రలోనే తొలిసారిదని అన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా తీర్చేందుకు ముందుంటున్నామని అన్నారు. రకరకాల ఇబ్బందులతో, పంటలపై పెట్టుబడులతో చేతిలో డబ్బులు లేని సందర్భంలో ఏదైనా కారణంతో రైతు మృతి చెందితే ఆ కుటుంబం నిరాధారమై పోతుందన్నారు. రైతు కోసం ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తున్నారన్నారు. ఎకరానికి రూ. పదివేలు ఇవ్వడం రైతుబిడ్డగా కేసీఆర్ చేస్తున్న మంచి పనిగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు.

# తెలంగాణ పథకాలు కేంద్రం కాపీ కొట్టడం దేశానికి తెలిసిందే

**నిజామాబాద్,మార్చి20(ప్రజామంటలు):** దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా పంట పెట్టుబడి పథకం కింద రైతులందరికీ ఎకరానికి రూ.5వేల చొప్పున ఇవ్వడం దానిని కేంద్రం కాపీ కొట్టడం దేశానికి



తెలిసిందేనని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. మిషన్ భగీరథను కూడా కాపీ కొట్టారని అన్నారు. నిజానికి తెలంగాణ పథకాలను పూర్తిగా కాపీ కొడితే దేశం తెలంగాణ లాగా ఎప్పుడో అభివృద్ధి చెందేదని అన్నారు. ప్రపంచంలో రైతులకు పెట్టుబడి రాయితీ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనని చెప్పారు. తెలంగాణ రైతులకు ఇది గొప్ప వరమని ఆయన అన్నారు.

ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా రైతులకు చెక్కుల పంపిణీ జరుగుతుందని తెలిపారు. దేశంలోనే కాదు ప్రపంచంలో కూడా ఎక్కడా కూడా ఈ పథకం లేదన్నారు. రైతు వద్ద శిస్తు వసూలు చేయకుండా పంట పెట్టుబడి పథకం అమలు చేస్తున్నామని, ఇది తెలంగాణ రైతాంగానికి గొప్ప వరమన్నారు. ఆత్మగౌరవంతో రైతులు బతకాలన్నదే కెసిఆర్ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉద్ఘాటించారు. రాష్ట్రంలో రైతులకు అన్ని విధాలా అండగా ఉండటానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ క్రమంలోనే రైతుల కోసం రైతు వేదికల భవనాలను నిర్మిస్తున్నామని మంత్రి వేముల వెల్లడించారు.రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. దీని కోసం భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా జరుగుతుందన్నారు. ప్రస్తుతం 300కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రోడ్లను రాష్ట్రమే నిర్వహిస్తుందని, రోడ్ల నిర్మాణానికి కావాల్సిన భూసేకరణలో ఎలాంటి జాప్యం లేదన్నారు. నాలుగు లైన్ల వద్ద భూసేకరణ ఆలస్యమవుతుందని, ఆలస్యం వల్ల ఏ ఒక్క ప్రాజెక్టు కూడా రద్దు కాలేదన్నారు. రాబోయే కాలంలో భూసేకరణ పూర్తిచేసి రహదారులను వేగంగా పూర్తిచేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

# గ్రామాల్లో అభివృద్ధికి చర్యలు

### పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

**పెద్దపల్లి,మార్చి20(ప్రజామంటలు):** రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి పేర్కొన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు ముఖ్య మంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. రైతు సంక్షేమం కోసమే తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నదని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలంగాణ రాష్ట్రానికే దక్కిందని పేర్కొన్నారు. రైతు సమస్యలను పరిష్కరిం చడంతోపాటు గోదాంల నిర్మాణం, తదితర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు చెప్పారు. గ్రామాల్లో ఎటు చూసినా పచ్చదనంతో ఉండేలా చెట్లను







పెంచుకోవాలనీ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మనోహర్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాలాభివృద్ధి కోసం ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ప్రతి గ్రామ పంచాయతీకి ట్రాక్టర్‌ను కొనుగోలు చేసే కార్యక్రమం చేపట్టారని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్యం, పచ్చదనం పెంపొందిం చేందుకు హరితహారంలో నాటిన మొక్కలను సంరక్షించు కునేందుకు ట్రాక్టర్లను వినియోగించాలన్నారు. గ్రామాల్లో చెత్తను డంపింగ్ యార్డులకు తరలించేందుకు ట్రాక్టర్లను వాడుతూ పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కరోనా నేపథ్యంలో గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూనే తమ వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

# వేసవిలో మొక్కల సంరక్షణకు చర్యలు

**జనగామ,మార్చి20(ప్రజామంటలు):** గత హరితహారంలో నాటిన మొక్కలను కాపాడుకుంటూ వచ్చే హరిత హారం కార్యక్రమం కోసం సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి జిల్లా పంచాయితీ అధికారులు సూచించారు. ఎగువప్రాంత జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని పెద్దఎత్తున నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. గతేడాది హరితహారంలో చేపట్టిన మొక్కలు ఎండిపోకుండా కాపాడాలని అన్నారు. స్థానిక అధికారులు వాటి రక్షణ బాధ్యతలు



తీసుకోవాలన్నారు. మొక్కల సంరక్షణ కమిటీలు మండల, డివిజన్ స్థాయిలలో ఉంటాయన్నారు. జాతీయ రహదారి వెంట నాటిన మొక్కల సంరక్షణకు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కమిటీలు వేయను న్నామని తెలిపారు. జనగామ జిల్లాలో తెలంగాణకు హరితహారం పథకంలో భాగంగా ఈఏడాది పెద్దఎత్తున మొక్కలు నాటాలని, గతంలో నాటిన ప్రతీ మొక్కను సంరక్షించుకునే దిశగా ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పంచాయితీ అధికారి రంగాచారి సూచనలు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నర్సరీల్లో మొక్కల పెంపకానికి అటవీశాఖ, డీఆర్‌డీఏ నర్సరీల్లో మొక్కల వివరాలపై సమీక్షించారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు అవసరమైన ప్రదేశాలను సకాలంలో గుర్తించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు జిల్లాలో అమలవుతున్న డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో నిర్దేశించిన గడువులోగా ఇళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

# గిరజన సంక్షేమానికి చర్యలు: కలెక్టర్

**నిర్మల్,మార్చి20(ప్రజామంటలు):** గిరిజన అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అన్నారు. పీటీజీల అభివృద్ధికి ఐటీడీఏ ఆధ్వర్యంలో సీసీడీపీ నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. 58 సంవత్సరాలు నిండిన గిరిజన కళాకారులను పింఛన్ సౌకర్యం ఉందని, లబ్ధిదారులకు అందేలా చూడాలన్నారు.ఐటీడీఏ ఆధ్వర్యంలో గిరిజనుల



అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాల్లో డ్రాపౌట్లు లేకుండా డైరెక్టర్లు సహకరించాలన్నారు. అలాంటి పిల్లలను నేరుగా పాఠశాలలో చేర్పించాల న్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా డైరెక్టర్లు సహకరించాలని అన్నారు. ఇందిరజల ప్రభ పథకం ద్వారా గిరిజన వ్యవసాయ భూములను అభివృద్ధిపర్చేందుకు వ్యవసాయ బోరుబావులు, విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయల ఏర్పాటుకు ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేసిందన్నారు.

ఉపాధ్యాయులు లేని చోట సర్దుబాటుచేయాలని కలెక్టర్ డీడీని ఆదేశించారు. నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలన్నారు. అత్యవసర సమయాలలో ఉన్న వ్యక్తులకు నేరుగా జిల్లా కేంద్రానికి తరలించాలని ఏజెన్సీ వైద్యాధికారికి సూచించారు.

## శుభకృత్ నామ సంవత్సర
# పంచాంగ ఆవిష్కరణ


**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ ప్రభుత్వ ఉద్యోగ అభివృద్ధి సంఘము ముద్రించిన 2023-2024 శుభకృత్ నామ సంవత్సర పంచాంగాన్ని జనగామ జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివ లింగయ్య ఆవిష్కరించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా భాద్యులు కొక్కొండ జగదీశ్వరా చారి, నల్లనాగుల రాజు, టి. మల్లికార్జున్, రంగు రామచంద్రమూర్తి, ఆంజనేయులు, జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ మాతృ సంఘ అధ్యక్షులు నారోజు రామేశ్వరా చారి, విశ్వబ్రాహ్మణ ఐక్యసంఘ జిల్లా అధ్యక్షులు దిగోజు నరసింహా చారి, జనగామ పట్టణ అయ్యప్ప ఆలయ ప్రధాన పూజారి కాసోజు రాజేశ్వరాచార్యులు, వలబోజు చక్రపాణి పాల్గొన్నారు.

## త్రికుటేశ్వర ఆలయంలో
# పూజలు నిర్వహించిన మంజులారెడ్డి

**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** ప్రముఖ సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులారెడ్డి సోమవారం ముత్తారం ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కోటేశ్వరచారి, చక్రాచారి ప్రత్యేక



పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. శ్రీశ్రీశ్రీ రాజయోగి సిద్దేశ్వర మహారాజ్ సూచన మేరకు ఆలయాన్ని సందర్శించినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధిలో తన పాత్ర తప్పకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగు రమాదేవి విజయప్రసాద్ రెడ్డి, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణోత్తములకు
# పంచాంగముల అందజేత

**జగిత్యాల మార్చి 20 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని అరవింద నగర్ వాసవి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం బ్రాహ్మణ వీధిలోని శ్రీరామ మందిరంలో శోభకృత్ నామ సంవత్సర పంచాంగములను



బ్రాహ్మణోత్తములకు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ సభాపతి తిగుళ్ల సూర్యనారాయణ శర్మ, గౌరవ అధ్యక్షులు కంజర్ల అనంత చార్యులు పంచాంగముల పూజ నిర్వాహకులచే నిర్వహింపజేశారు. అంతకు ముందు జ్యోతి ప్రజ్వలనచే కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గ అధ్యక్షుడు ఉమాకాంత్ శర్మను సత్కరించారు.

## అభివృద్ధికి ఆకర్షితులై
# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**ఎల్కతుర్తి మార్చి 20 (ప్రజామంటలు):** అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామానికి చెందిన 50 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



వొడితల సతీష్ కుమార్, మాజీ ఎంపిటిసి బత్తిని వెంకటేశ్వర్లు, బత్తిని మొగిలి, దాట్ల నరేష్ బిఎస్పి, రమేష్, మురళి, కుమారస్వామి, ప్రవీణ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సంపత్ , బావుపేట గ్రామానికి చెందిన గ్రామ యువకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

# చేసిన అభివృద్ధిని చూసి 'టిడిపిని ఆదరించండి'

- టిడిపి జిల్లా అధ్యక్షులు మహంకాళి రాజన్న

**జగిత్యాల మార్చి 20 (ప్రజా మంటలు)** ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న నేటి తెలంగాణా టిడిపి పాలనలోనే అభివృద్ధి చెందిందని చేసిన అభివృద్ధిని చూసి టీడీపీని ఆదరించాలని టిడిపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు మహంకాళి రాజన్న కోరారు. టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సోమవారం జగిత్యాల లో ఇంటింటి పర్యటన చేపట్టి టిడిపి హయాంలో చేపట్టిన అభివృద్ధిపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజన్న మాట్లాడుతూ 10 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో 9 ఏండ్ల తెరాస పాలనలో రాష్ట్రానికి జరిగిన అభివృద్ధి ఏమిలేదన్నారు. ఇప్పుడు రాష్ట్ర తలసరి ఆదాయం దేశంలోనే ముందుండడం వెనక ఆనాడు టిడిపి పాలనలో చేసిన అభివృద్ధి కారణమన్నారు. 2014 లో రాష్ట్రం మిగులు బడ్జెట్ లో ఉంటే నేడు లోటు బడ్జెట్ లోకి చేరిందని రాజన్న అన్నారు. నేటి తెలంగాణ అంతా అవినీతి, కుంభకోణాలతో నిండిపోయిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ గంగలో కలిశాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, తెరాస పాలనలోని అభివృద్ధిని 2004 వరకు అధికారంలో ఉన్న టీడీపీ చేసిన అభివృద్ధిపై ప్రజలు బేరీజు వేసుకోవాలని రాజన్న కోరారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు టిడిపిని అధికారంలోకి తేవాలని ఓటర్లను టిడిపి జిల్లా



అధ్యక్షులు మహంకాళి రాజన్న కోరారు. ఆయన వెంట టిడిపి రాష్ట్ర కార్యదర్శి అక్కినపెల్లి కాశినాథం, రాష్ట్ర రైతు కార్యదర్శి చంద్ర శేఖర్, సోమా నారాయణరెడ్డి, భార్గవ రామ్, న్యాయవాది విజయ్ కుమార్, నాయకులు బత్తుల కొండయ్య, బాలకృష్ణ, కొండ శ్రీధర్, స్వర్గం వేంకటేశం, కొలుగురి ప్రసాద్ రావు, సాన రాములు తోపాటు పలువురు ఉన్నారు.

## "సాహితీ కిరణం జాతీయ పురస్కారం
# అందుకున్న డాక్టర్ మోహనకృష్ణ భార్గవ"

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** పెద్దపల్లి జిల్లా మంథని మండలంలోని శ్రీ జానకీ రామ కళ్యాణ వేదికలో శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 'జాతీయ మహా కవి సమ్మేళనం' లో జనగామ జిల్లాకు చెందిన ప్రముఖ సామాజిక కవి, రచయిత, డాక్టర్ ఎక్కలదేవి మోహనకృష్ణ భార్గవ "సాహితీ కిరణం - జాతీయ ప్రతిభ పురస్కారం", "నందీ పురస్కారం" అందుకున్నారు. నిర్వాహకులు, చైర్మన్ దూడపాక శ్రీధర్, ప్రధాన కార్యదర్శి ఎస్వీఆర్ వెంకటేష్, పెద్దపల్లి జిల్లా జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్మన్ శైలజ, సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్, పర్యావరణ వేత్త రవిబాబు, జెడ్పీటీసీ తగరం సుమలత, పలువురు జాతీయ స్థాయి ప్రముఖ కవులు, కళాకారుల చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. మోహనకృష్ణ కు 'గజముఖ పంచలోహ కంకణం' శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ సాహిత్య రంగంలో మోహనకృష్ణ చేస్తున్న కృషి, జాతీయ స్థాయిలో ఎనలేని కీర్తిని తెచ్చాయని, అనేక కవితలు, రచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తున్న విధానం ఆదర్శవంతమన్నారు. మరెన్నో రచనలతో సమాజానికి మార్గనిర్దేశన చేయవలసిన బాధ్యత యువ కవులపై ఉందని, అందుకు గాను ప్రతిభావంతులైన యువ కిరణాల సాహిత్యానికి పట్టం కడుతూ, ప్రతిభావంతులకు పట్టాభిషేకం చేసేందుకు నేడు మోహనకృష్ణ కు సాహితీ కిరణం జాతీయ పురస్కారం, నందీ పురస్కారాలతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. భార్గవ మాట్లాడుతూ.... తనకు ఇంతటి అత్యున్నత పురస్కార ప్రదానం చేసి, సత్కరించిన నిర్వాహకులకు, అభినందనలు తెలిపిన ధన్యవాదాలు తెలిపారు. గజ్జెల నర్సిరెడ్డి, జక్కా నర్సిరెడ్డి, కందాడి మల్లారెడ్డి, పాశం శ్రీశైలం, యెలసాని



కృష్ణమూర్తి, రాంబాబు, కుర్రెముల రాంప్రసాద్, ఉపేందర్ రెడ్డి, ఉమాకర్, వేణుగోపాల్, మధుసూదన్, హనుమారెడ్డి, డాక్టర్ వేముల సదానందం, గుడికందుల కృష్ణ, కోడం కుమారస్వామి, అయిలా సోమనర్సింహ్మా చారి, పొట్టబత్తిని భాస్కర్ అభినందనలు తెలుపుతూ ఇలాంటి మరెన్నో జాతీయ విశిష్ట పురస్కారాలు అందుకుంటూ జనగామ కీర్తిని చాటి చెప్పాలని కాంక్షించారు.

## ప్రధాన రహదారి వెంట
# ప్రమాదకరంగా వ్యవసాయ బావులు

- ఎక్కడా హెచ్చరిక బోర్డులు, సేఫ్టీ వాల్స్ కనిపించని వైనం
- ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్

**వేలేరు మార్చి 20 (ప్రజామంటలు):** ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామం నుండి వేలేరు మండల కేంద్రానికి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న వ్యవసాయ బావులు ప్రమాదకరంగా ఉన్నాయని ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ అన్నారు. వేలేరు ప్రధాన రహదారి పక్కన ఉన్న వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావిలో బైక్ తో సహ పడ్డారని సర్పంచ్ కు ఈత రావడంతో ప్రాణపాయ స్థితి తప్పిందని అన్నారు. కొత్తగా ఏర్పడిన వేలేరు మండలానికి బీటీ రోడ్డు నిర్మించారు కానీ రోడ్డు పక్కన ఉన్న వ్యవసాయ బావులకు కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న బావుల వద్ద చెట్లు ఏపుగా పెరిగి బావులు కనపడకుండా ఉన్నాయని, రోడ్డు వెంట ఉన్న బావులకు రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా వేసిన బీటీ రోడ్డు కావడంతో వాహనదారులు అతివేగంతో వాహనాలు నడుపుతున్నారని, వాహనాలు అదుపు తప్పితే పక్కనే ప్రమాదం పోంచి ఉందని అన్నారు. మండల కేంద్రానికి తరచుగా ఎమ్మార్వో,ఎంపీడీవో,పోలీస్ స్టేషన్ ఆఫీసులకు, జనాలు వస్తున్నారు అంతేకాకుండా పక్కనే గురుకుల హాస్టల్ పిల్లలు ఉన్నారని వేలేరు మండలంలో రెండు వైన్ షాపులు ఉన్నందున తాగి వాహనాలు నడుపుతారు. కాబట్టి



ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున ఇప్పటికైన సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు పక్కన ఉన్న బావులను గుర్తించి రక్షణ గోడలు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ బావుల వద్ద రోడ్డు వైపు రేయిలింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని లేకుంటే ఇదే బావుల వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, సలీంమాలిక్, రాజు, సురేష్, కరుణాకర్, చారి, అనిల్, మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పిఎస్సి లికేజీపై బీజేపి నిరసన

**ధర్మపురి మార్చి 20 (ప్రజామంటలు):** బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్ష ప్రశ్న పత్రాల లేకేజీకి వ్యతిరేకంగా నిరసన దీక్ష చేపట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇదిగో నోటిఫికేషన్లు అదిగో ఉద్యోగాలు అంటూ నిరుద్యోగులను నిండా ముంచుతూ వారి జీవితాలతో చెలగాటమాడుతుందని బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కస్తూరి సత్యమ్ అన్నారు. చాలామంది విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగాల కోసం తమ ధన, మాన, ప్రాణాలను లెక్కచేయకుండా ఇంటి వద్ద ఆస్తులు అమ్ముకొని కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుని ఉద్యోగాలకు సిద్ధమైతే తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీకి పాల్గొని లక్షలాదిమంది నిరుద్యోగుల జీవితాల్లో మట్టి కొట్టి చీకటి నింపిందని అన్నారు. బిజెపి మండల పట్టణ అధ్యక్షులు సంగెపు గంగారం, బెజ్జరపు లవన్, జిల్లా ఉపాధ్యక్షులు గాజుల మల్లేశం, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఓరగంటి చంద్రశేఖర్, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కాడే సూర్యనారాయణ, స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచి రాజేష్, జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం. మహిళ



మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చింతకింద అనసూర్య, కొత్తపేట సర్పంచ్ కొమ్ము రాంబాబు, ధర్మపురి నియోజకవర్గ మండల అధ్యక్షులు చక్రపాణి, యల్లా తిరుపతిరెడ్డి. మేడవెని శ్రీధర్, దోనకొండ నరేష్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, గాజు భాస్కర్, నరవేని మూర్తి, వివిధ మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# చెత్తా చెదారంతో నిండిన మురికి కాలువ

**రాయికల్ మార్చి 20 (ప్రజామంటలు):** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలోని 7వ వార్డులో మురికి కాలువ చెత్తా చెదారంతో నిండి ఉండడంతో



వార్డు ప్రజలు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. దోమల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందని సంబంధిత అధికారులు, పాలక వర్గం గ్రామంలో ఎప్పటికప్పుడు మురికి కాలువలలోని చెత్తను తొలగించేల చర్యలు తీసుకోవాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# పోషకాహారమే తల్లి బిడ్డలకు శ్రీరామరక్ష

**రాయికల్ మార్చి 20 (ప్రజామంటలు):** మండలంలోని కొత్తపేట వడ్డెర కాలనీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ




కార్యక్రమంలో వడ్డెర కాలని గ్రామ సర్పంచ్ మన్నెగుండ్ల వెంకమ్మ మాట్లాడుతూ.... పోషకాహారం యొక్క ఆవశ్యకతను గర్భిణీలు మరియు బాలింతలకు తెలియజేయడం జరిగింది. సమతుల ఆహారం తీసుకోవడం వల్లనే గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శి,అంగన్వాడీ టీచర్, ఆయా, గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో
# గిరిజన మహిళలకు స్థానం

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చరిత్రలో పాలకమండలిలో ఒక గిరిజన మహిళలకు స్థానం కల్పించడం చాలా



సంతోషకరమైన విషయమని గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి హాజరై డైరెక్టర్ గా నియమించబడిన అజ్మీరా మంగమ్మ స్వామి నాయక్ ని నర్మెట్ట జెడ్పిటిసి మాలోతు శ్రీనివాస్, జనగామ మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ అనిత వాంకుడోత్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జనగామ జిల్లా అధ్యక్షులు భూక్య వాసు అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యకి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టర్‌కు వినతి పత్రం
# అందజేసిన యువజన కాంగ్రెస్

**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నారగోని నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో టిఎస్పిఎస్సి ప్రశ్న పత్రం లీకేజీ చేసి, 30 వేల మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డు మీదకు



తెచ్చి బలి చేసిన చైర్మన్, లీకేజీ చేసిన వ్యక్తినీ వెంటెనే సస్పెండ్ చెయ్యాలని హన్మకొండ జిల్లా కలెక్టర్ కు భీమదేవరపల్లి యువజన కాంగ్రెస్ వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెవ్వ శివరామకృష్ణ, కార్యదర్శి బొక్కల ప్రమోద్, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల అధ్యక్షులు బిర్రు రాజు, ఉడుతల కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు ఉల్లెంగల నరేష్, తాల్లపెల్లి మధు, గణపాక అలెగ్జాండర్, సల్మాన్, వంశీ, జానకిరామ్, ఫిరోజ్, గణపతి, సన్నీ, శ్రీకాంత్, రియాజ్, కృష్ణ, రాకేష్, ప్రకాష్, సిద్దు, అఖిల్, వికాస్, చింటూ, ప్రదీప్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంజులక్క యువసేన అధ్యక్షుడు రాజీనామా

**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గ కర్ణకంటి మంజులక్క యువసేన నియోజకవర్గం అధ్యక్షుడు గజ్జల సురేష్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్టు సోమవారం రోజు ప్రకటించారు. ఈ సందర్భంగా



ముల్కనూర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గజ్జల సురేష్ మాట్లాడుతూ మంజులక్క యువసేన అధ్యక్షుడిగా తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. తన భవిష్యత్ రాజకీయ కార్యచరణ త్వరలో ప్రకటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు తాళ్లపల్లి పవన్, బొల్లంపల్లి రాజు, అంబాల రాజ్ కుమార్, అంబాల భాస్కర్ పాల్గొన్నారు.

## అవార్డులు అందుకున్న
## డా. సమీన పర్వీన్, డా. షేక్ చాంద్ పాషా

**ముంబాయి మార్చి 20 (ప్రజామంటలు):** ముంబాయ్‌లో శూన్య సే శిఖర్ ఫౌండేషన్ వారి 125 వ బర్త్ యనీవెర్సరీ ట్యాగ్ మూర్తి మాత రామబాయ్



అంబేద్కర్ సమాన్ వేడుకలలో ప్రకృతి ప్రేమికురాలు, రచయిత, గవర్నమెంట్ టీచర్, డా. షేక్ సయ్యద్ సమీన పర్వీన్, టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా 125 వ బర్త్ యనీవెర్సరీ రామబాయ్ అవార్డు కు ఎంపిక చేయబడ్డారు. దీనికి ముఖ్య అతిధిగా అంబేద్కర్ మనుమడు భీమ్ రావు అంబేద్కర్ వారి సతీమణి దర్శన మరియు సినీ ప్రముఖులు సింగర్ సురేష్ భోస్లే, బి. ఆశిష్ పాల్గొన్నారు.

## టీఎస్పీఎస్సీ పోటీ పరీక్ష అభ్యర్థులకు
## ఉచిత శిక్షణకు ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాట్లు

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** టీఎస్పీఎస్సీ, పోటీ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ కోసం ఏబీవీ డిగ్రీ కళాశాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని వారు పరీక్షలకు హాజరయ్యేంతవరకు భోజన వసతి,



స్టడీ రూమ్, స్టడి మెటీరియల్, సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సోమవారం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .... ప్రభుత్వం ప్రత్యేకంగా పోటీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం ఈ సౌకర్యాన్ని కల్పించారని మన జిల్లాలో ఎస్సీ అభ్యర్థులు 60 మంది, ఎస్టీ అభ్యర్థులు ఆరుగురు, బిసి అభ్యర్థులు 25, మైనార్టీ అభ్యర్థులు ఐదుగురు, ఇప్పటికే పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే 100 మంది, మొత్తం అభ్యర్థులకు కలిపి జూన్ 10వ తేదీ వరకు ఈ ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరిగిందని కావున జిల్లాలోని విద్యార్థులు గ్రూప్ వన్ నుండి ఫోర్ వరకు దరఖాస్తు చేసుకొని పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం సంబంధిత విభాగాల అధికారులతో కలిసి ఏబీవీ డిగ్రీ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించి వారికి కావలసిన భోజన వసతి, లైటింగ్, స్టడీ మెటీరియల్, తదితర సౌకర్యాలు విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ, మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, ఎస్సీ కార్పొరేషన్ సంక్షేమ అధికారి కొర్నియల్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా అధికారులు రామాచారి, కళాశాల ప్రిన్సిపల్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శూన్య సే శిఖర్ ఫౌండేషన్ అవార్డ్ తీసుకున్న డా. చాంద్ పాషా

**అభినందించిన ఎంఎల్‌సి టి. జీవన్ రెడ్డి**

**జగిత్యాల మార్చి 20 (ప్రజామంటలు):** ముంబై లో శూన్య సే శిఖర్ ఫౌండేషన్ వారి 125 వ రామబాయ్ పుట్టినరోజు వేడుకలో అవార్డ్ తీసుకున్న టిపిసిసి ఎన్ఆర్ఐ కన్వీనర్ షేక్ చాంద్ పాషా. ముంబై నుండి జగిత్యాలకు రాగానే,




జగిత్యాల గాంధీ భవన్ లో ఎంఎల్‌సి టి. జీవన్ రెడ్డి ఘనంగా సత్కరించి, సోషల్ వర్కర్ గా ఇంకా మంచి పనులు చేస్తూ ముందుకు సాగాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, జిల్లా మైనారిటీ చైర్మన్ మన్సూర్ అలీ, జిల్లా టిపిసిసి యూత్ ప్రెసిడెంట్ మధు, ఫోర్ లీడర్ దుర్గయా, టౌన్ టిపిసిసి ప్రెసిడెంట్ మోహన్ సెట్, మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ నిహల్, పిసిసి ఆర్గనైజేషన్ బాండ శంకర్, గాజుల రాజేందర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఎస్పిఎస్సి ని వెంటనే రద్దు చెయ్యాలి

**● జగిత్యాల బిజెపి దళం**

**జగిత్యాల మార్చి 20 (ప్రజామంటలు):** బీజేపీ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జగిత్యాల నియోజకవర్గంలోని స్థానిక తహసీల్ చౌరస్తా వద్ద నిరసన దీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు మాట్లాడుతూ.... తెలంగాణ ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారిగా విడుదల చేసినా ఒకే ఒక్క గ్రూప్ 1 నోటిఫికేషన్ ఆ నోటిఫికేషన్లో అవకతవకలు జరిగాయి. దీనికి కారణమైన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని భారతీయ జనతాపార్టీ జగిత్యాల శాఖ డిమాండ్ చేస్తోంది. అసెంబ్లీ కన్వీనర్ మదన్ మోహన్ మాట్లాడుతూ.... టిఎస్పిఎస్సి పేపర్ లీకేజ్ కు సంబంధించిన వారిని వెంటనే శిక్షించాలని అదే విధంగా గ్రూపు అభ్యర్థులకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి, విధంగా లీకేజీల ప్రభుత్వానికి రాబోయే ఈ రోజుల్లో ప్రజలు గుణపాఠం చెబుతారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బీజేపీ నాయకురాలు డా. బోగ శ్రావణి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడడంలో మొదటి ఎజెండా నీళ్లు, నిధులు, నియామకాలు. మరి అలాంటి నియామకాల్లో ఇన్ని అవకతవకలు జరుగుతున్నాయి. 2014 ఎలక్షన్లో కేసీఆర్ గద్దెనెక్కిన తర్వాత 1,20,000 ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పారు మరి 1,20,000 ఉద్యోగాలు ఏవి ??? అని అడుగుతున్నాం, అదే విధంగా ఏ ప్రభుత్వ ఆఫీస్ లో చూసినా అన్ని పోస్టులు ఖాళీలు ఉన్నాయి వాటిని వెంటనే భర్తీ చేయాలని మేము భారతీయ జనతాపార్టీ జగిత్యాల శాఖ తరపున డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ అధ్యక్షులు వీరబత్తిని అనిల్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాగిల్ల సత్యనారాయణ, ఒబిసి మోర్చా అధ్యక్షులు కొక్కు గంగాధర్, సారంగాపూర్ మండల అధ్యక్షులు ఎండబెట్ల






వరుణ్‌కుమార్, అర్బన్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంత ప్రతీ ఇంటికి ప్రాకృతిక చెరువు వంటిది

**● జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత**

**జగిత్యాల మార్చి 20 (ప్రజామంటలు):** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఇంకుడు గుంతలపై జెడ్పీ సీఈవో రామనుజాచార్యులు, డిఆర్డిఒ లక్ష్మి నారాయణ, డిపిఒ నరేష్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.... ఇంటిల్లి పాది ఆరోగ్యానికి ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి అయినందున గౌరవ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దూరదృష్టితో చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో మిగిలిన ఇంకుడు గుంతలు (సోక్ పిట్స్) నిర్మాణం ప్రజాహితమైనందున ఇట్టి ఇంకుడు గుంతలను ప్రతి ఇంటికి తప్పనిసరిగా మంజూరి తీసుకోవాలని డి.ఆర్.డి.ఓ. ని ఆదేశించారు. జిల్లా లోని అన్ని గ్రామములలో మురుగు నీరు రోడ్డుపై నిలువడంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ, తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రజలకు అవగాహన కల్పించి ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇట్టి ఇంకుడు గుంతల ఏర్పాటు ప్రకియలో భాగంగా గ్రామస్థాయిలో గల స్వయం సహాయక బృందములను, సంబందిత గ్రామ మరియు మండల స్థాయి అధికారులకు స్పష్టమైన సూచనలు జారీచేసి ఇంకుడు గుంతల నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టి సాధ్యమైనంత త్వరలో పూర్తి అగునట్లు చర్యలు తీసుకోవాలని అధికారులను జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామములలో పల్లె ప్రగతి కార్యక్రమంలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రామాణికల ప్రకారం గ్రామ పరిశుభ్రతయే ప్రధాన ధ్యేయముగా క్రమము తప్పకుండ ప్రతి రోజు తడి పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి ప్రత్యేకముగా ఏర్పాటు చేయబడిన డంపింగ్ యార్డ్ %ళి%సాగ్రిగేషన్ షెడ్%ఠి% లో ప్రోగుచేయుటకు మరియు ఇట్టి సేకరణ ద్వారా గ్రామములో ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించుటకు గ్రామస్థాయిలో పంచాయతి విభాగము మరియు సంబదిత అధికారుల నిరంతర



పర్యవేక్షణ జర్గునట్లు స్పష్టమైన సూచనలు జారీ చేయుచూ తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతి అధికారిని ఆదేశించారు. జగిత్యాల జిల్లాలోని అన్ని గ్రామముల వారిగా ప్రణాళికలు రూపొందించి ఆరోగ్య తెలంగాణే ధ్యేయంగా సీఎం కెసిఆర్ అధ్వర్యంలో పరిశుభ్రతలో రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అధికారులను జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆదేశించారు.

## ప్రజావాణి దరఖాస్తులను
# పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

**● కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య**

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు సమస్యలు విన్నవించుకున్నారు. బచ్చన్నపేట మండలంకు చెందిన ముద్రకోల కవిత, తాను నిరుపేద ఒంటరి మహిళను అని తనకు జీవనోపాధి కోసం అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయగలరని దరఖాస్తు చేసుకున్నారు. రఘునాథపల్లి మండల, కేంద్రానికి చెందిన బిట్ల విటల్, తాను 100% వికలాంగుడిని తనకు దివ్యాంగులకు కల్పించే రుణ సదుపాయం కల్పించి కిరాణం జనరల్ స్టోర్స్ సబ్సిడీ రుణం ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. రఘునాథపల్లి మండలం, గోవర్ధనగిరి గ్రామానికి చెందిన కంధ్లగోల బుచ్చయ్య, తన కబ్జాలో కలిగిన భూమిపై ధరణి ద్వారా పాసుబుక్కులు ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. జనగామ మండలం, వడ్లకొండ గ్రామానికి చెందిన గుండె రేణుక, తాను పాత కార్యాలయంలో స్వీపరుగా పని చేశానని ఇప్పుడు తనను కొత్త కాంట్రాక్టర్ పనిలో నుండి తీసేసారని మళ్ళీ తన జీవనోపాధి కోసం ఏదైనా కార్యాలయంలో స్వీపర్ ఉద్యోగం ఇప్పించగలరని దరఖాస్తు చేసుకుంది. లింగాల గణపురం మండలం, కుందారం గ్రామానికి చెందిన ఆర్.లక్ష్మి, తనకు తెలియకుండా తన భూమిని అక్రమ పట్టా చేసుకున్నారని అట్టి పట్టాను రద్దుచేసి తనపై పట్టా చేయగలరని దరఖాస్తు చేసుకున్నారు. బచ్చన్నపేట మండలంకు, చెందిన మార్క అంజయ్య, తన సొంత భూమిని కబ్జా చేయుటకు ఉద్దేశపూర్వకంగా



కొంతమంది వ్యక్తులు చూస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రాంరెడ్డి, స్టేషన్ఘన్పూర్ ఆర్డిఓ కృష్ణవేణి, జిల్లా అధికారులు సంబంధిత విభాగాల సిబ్బంది కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, యోతేషాం అలీ, తదితరులు పాల్గొన్నారు.

# కాయితి శంకర్‌కు బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు ప్రధానం

**రాయికల్ మార్చి 20 (ప్రజామంటలు):** రాయికల్ పట్టనానికి చెందిన సీనియర్ అంబేద్కర్ నాయకులు అంబేద్కర్ వాది అయిన కాయితి శంకర్ డా. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. ఈ నెల 12 ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి లో జరిగిన సౌత్ ఇండియా రైటర్స్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి డా. యు. సుబ్రమనియమ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ వర్గాల సాహిత్యం ముందుకు తీసుకపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి యేటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు కవులకు రచయితలకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ఈ అవార్డును అందజేస్తున్నట్లు తెలిపారు. 6 రాష్ట్రాల నుంచి 600 మంది డెలిగేట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా జనరల్ సెక్రటరీ జి. విష్ణువర్ధన్, కమిటీ సభ్యులు యం. గౌతమ్, బాధే వెంకటేశం, ముక్కెర సంపత్, తాటికంటి ఐలయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, గంగాదేవి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## కుక్కల, కోతుల బెడదపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**జనగామ మార్చి 20 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి జనగామ పట్టణంలోని మూడు, నాలుగు వార్డులో కోతుల బెడద, కుక్కల స్వైర పై



కలక్టర్ కు వినతిపత్రం ఇచ్చారు. కుక్కలు విహారం చేస్తూ చిన్న పిల్లలను వృద్ధులను కరిచాయి. స్కూల్ పిల్లలు అధికంగా ఉండడం వలన కుక్కలు బృందాలుగా ఏర్పడి చిన్న పిల్లలను వృద్ధులను కరుస్తున్నాయి. ఈ వార్డులో సరైన రోడ్డు సదుపాయం లేక వాహన చోదకులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. తక్షణమే ఈ సమస్యలను పరిష్కరించాలని బిజెపి జిల్లా ప్రచార కార్యదర్శి పెద్దోజు జగదీష్ జిల్లా కలెక్టర్ కి తెలపగా కలెక్టర్ తక్షణమే మున్సిపల్ కమిషనర్ ని పిలిచి విచారించి సమస్య పరిష్కారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రయ్య నరసింహారెడ్డి శివకుమార్ మాశెట్టి నరేష్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని మాజీ ఎం.పి. పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ బృందం

## అంగన్వాడి కేంద్రాలలో
# పోషన్ పక్వాడా కార్యక్రమాలు

**ధర్మపురి మార్చి 20 (ప్రజామంటలు):** పోషన్ పక్వాడా కార్యక్రమాలు సోమవారం నుంచి వారం రోజులపాటు, ప్రతి అంగన్వాడి ప్రారంభించారు.



ఇందులో భాగంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత, పిల్లలలో పెరుగుదల, పర్యేక్షణ, గృహ సందర్శనలో కుటుంబ సభ్యులకు చిరు ధాన్యాల గురించి వివరించడం, ప్రతి ఇంటిలో కిచన్ గార్డెన్ ఏర్పాట్లు, వ్యక్తిగత పరిశుభ్రత, యోగా మొదలైన వాటిపైన ప్రతిరోజు ఒక కార్యక్రమం. నిర్వహించబడుతుంది. న్యూ హరిజనవాడ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఇందులో వార్డు సభ్యులు తల్లులు, మహిళా స్కూల్ టీచర్, అంగన్వాడి కార్యకర్త మాధవి, ఇన్చార్జి సిడిపిఓ కుసుమ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల కారణంగా
# నష్టపోయిన రైతులను ఆదుకోండి

**రైతు సంఘం మండల కన్వీనర్: కాంతాల శ్రీనివాస్ రెడ్డి**

**చిగురుమామిడి మార్చి 20 ( ప్రజామంటలు):** భారీ ఈదురు గాలులతో, ఉరుములతో, వడగండ్లతో కురిసిన వర్షానికి రైతులు పండిస్తున్న వరి పంట మొక్కజొన్న, పొద్దుతిరుగుడు వివిధ రకాల ధాన్యపు పంటలు, మామిడి తోటలు, పండ్ల మరియు కూరగాయల తోటలతోపాటు తదితర పంటలు చిగురుమామిడి మండలంలో ఉల్లంపెల్లి బొమ్మనపల్లి, రేకొండ సుందరగిరి, నవాబుపేట గంగిరెడ్డిపల్లె, ఇందుర్తి తదితర గ్రామాల్లో చాలావరకు నష్టపోయినందున అట్టి రైతులను సంబంధింత అగ్రికల్చర్ మరియు హార్టికల్చర్ రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పొలాల దగ్గరికి వెళ్లి రైతులతో కలిసి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అట్టి రైతులకు నష్టపరిహారం అందించవలసిందిగా రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.




## వేలేరు సర్పంచ్‌ని పరామర్శించిన సద్దాం హుస్సేన్

**వేలేరు మార్చి 20 (ప్రజామంటలు):** వేలేరు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి శనివారం అదుపు తప్పి బావిలో పడి ప్రమాదం నుండి బయటపడ్డ



విషయం తెలుసుకొని ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్ గ్రామ పాలకవర్గంతో కలిసి సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించి వారు త్వరగా కోలుకోవాలని ఆ దేవుడిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ పరామర్శలో గ్రామ కార్యదర్శి రవికుమార్, వార్డు మెంబర్ సభ్యులు రమేష్, స్వరూప, స్రవంతి, ప్రసాద్, శకుంతల, పర్వీన్, కరుణ, మాజీ ఎంపీపీ దండ బుచ్చిరెడ్డి, విద్యావంతులు రాజరెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, మొగిలి సలీం మాలిక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# 'పుష్ప-2'చిత్రం అప్‌డేట్ కోసం ఆత్రుత

## ఏప్రిల్ 8న యాక్షన్ టీజర్ వదిలేందుకు ప్లాన్



'పుష్ప-2'చిత్రం అప్‌డేట్ కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. సరైన అప్‌డేట్ ఇవ్వడం లేదంటూ ఫ్యాన్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా వైజాగ్‌లో జరిగిన షెడ్యూల్ వార్త బయటకు వచ్చింది కానీ అంతకు మించి ఏమి చెప్పలేదు. అభిమానులు నిరాశ చెందుతున్న ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్ అందింది. బన్నీఫ్యాన్స్‌కు అదిరిపోయే ట్రీట్ ఇవ్వబోతున్నారట. ఏప్రిల్ 8న అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులను సర్‌ప్రైజ్ చేయడానికి సర్వం సిద్ధం చేస్తోంది పుష్ప-2 టీమ్. మూడు నిమిషాల యాక్షన్ కట్ టీజర్‌ను ఏప్రిల్ 8న విడుదల చేయనున్నారని తెలిసింది. ప్రస్తుతం ఈ టీజర్‌కు సంబంధించిన బ్యాగ్రౌండ్ స్కోర్ పనులు జరుగుతున్నాయని చిత్ర బృందం నుంచి సమాచారం. మూడు నిమిషాల నిడివి గల టీజర్‌లో అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు దర్శనమివ్వబోతున్నాయట. అయితే బన్నీ పుట్టినరోజున అభిమానులకు పండగే అని చెప్పొచ్చు. అల్లు అర్జున్, రష్మిక మందన్నా జంటగా సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. పుష్ప ప్యాన్ ఇండియా స్థాయిలో భారీ విజయం సాధించడంతో 'పుష్ప-2' అంతకుమించి ఉండేలా దర్శకుడు సుకుమార్ ప్లాన్ చేస్తున్నారు. మైత్రీ మూవీమేకర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మ్యూజిక్ మిసైల్ దేవిశ్రీప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# ఇక దసరా సినిమాలపై నిర్మాతల దృష్టి

## బాలకృష్ణ, మహేశ్ బాబుల సినిమాలపై ఫోకస్



సినిమా వాళ్ళంతా ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించే సంక్రాంతి సీజన్ పూర్తయిపోయింది. ఈ సంక్రాంతి సీజన్ లో నందమూరి బాలకృష్ణ మెగాస్టార్ చిరంజీవి బాక్స్ ఆఫీస్ వద్ద పోటీ పడగా రెండు సినిమాలకు మంచి క్రేజ్ వచ్చింది. మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన వాల్తేరు వీరయ్య సినిమాకి మంచి కలెక్షన్స్ లభించాయి. ఈ నేపథ్యంలో తరువాతి పండుగ సీజన్ దసరా మీద టాలీవుడ్ దర్శక నిర్మాతల దృష్టి పెడుతున్నారు. ఈసారి దసరాకి రెండు ఆసక్తికరమైన ప్రాజెక్టులు రిలీజ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. ముఖ్యంగా నందమూరి బాలకృష్ణ ప్రస్తుతానికి అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఒక సినిమా చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ 108 అనే పేరుతో సంబోధించబడుతున్న ఈ సినిమాలో బాలకృష్ణ సరసన కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇక ఈ సినిమాలో శ్రీలీల నందమూరి బాలకృష్ణ కుమార్తె పాత్రలో నటిస్తుందని ప్రచారం ఉంది. కానీ అది ఎంతవరకు నిజమనే విషయం మీద క్లారిటీ లేదు. ఇక ఈ సినిమాలో శ్రీలీల ఒక బాక్సర్ పాత్రలో కనిపిస్తోందని ఆ పాత్రకు సంబంధించి ప్రస్తుతానికి బాక్సింగ్లో శిక్షణ కూడా తీసుకుంటుందని తెలుస్తోంది. ఈ సినిమాని దసరాకి రిలీజ్ చేసేలా అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్ మీద సాహు గారపాటి హరీష్ పెద్ది ఈ సినిమా నిర్మిస్తున్నారు. మరోపక్క మహేష్ బాబు త్రివిక్రమ్ దర్శకత్వంలో చేస్తున్న తన 28వ సినిమాని కూడా దసరాకి రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నట్లుగా తెలుస్తోంది. నిజానికి ఈ సినిమాని ఆగస్టు 11వ తేదీన విడుదల చేస్తామని ఈ సినిమా నిర్మాత నాగవంశీ గతంలోనే ప్రకటించారు. కానీ ఇప్పుడు ఈ సినిమా షూటింగ్ లేట్ అయిన నేపథ్యంలో ఆగస్టు 11వ తేదీన రిలీజ్ చేయడం కష్టమే అని తెలుస్తోంది. దీంతో ఈ మహేష్ బాబు సినిమాని కూడా దసరాకి రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు. సినిమాల్లో మహేష్ సరసన పూజా హెగ్డే శ్రీ లీలా హీరోయిన్గా నటిస్తున్నారు. ఈ సినిమా టీజర్ ఉగాదికి ఉంటుందని ప్రచారమైతే.. జరుగుతోంది. ఈ సినిమాలు గనుక దసరాకు పోటీకి దిగితే.. బాలకృష్ణ వర్సెస్ మహేశ్ బాబుకు పోటీ తప్పదనే చెప్పాలి.



# నిరుద్యోగుల పాలిట నిరంకుశ ప్రభుత్వం బీఆర్ఎస్

- నిరుద్యోగుల ఓట్ల కోసమే నోటిఫికేషన్లు
- జిల్లా బీజేపీ కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్



**భీమదేవరపల్లి మార్చి 20 (ప్రజామంటలు):** రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 సం.లు అవుతున్న రాష్ట్రంలో ఉద్యోగాల నోటిఫికేషన్ ఇవ్వకుండా తాత్సారం చేయడం ప్రభుత్వ నిరంకుశ పాలన అని హనుమకొండ బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నోటిఫికేషన్లు ఇచ్చి నిరుద్యోగుల ఓట్లకు వల వేస్తున్నారని అన్నారు. గత 9 సం.ల నుండి కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూసిన నిరుద్యోగులు నోటిఫికేషన్లు రాగానే వాళ్ళు చేస్తున్న ప్రయివేటు ఉద్యోగాలను వదిలి వేసి ప్రిపేరు అయి ఎగ్జామ్స్ రాస్తే పేపర్ లికేజీ జరగడం నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని అన్నారు. సాక్షాత్తు సీఎం కూతురు కవిత లిక్కర్ దందాలో దొరికిపోతే ఈడి విచారిస్తామంటే గగ్గోలు పెట్టే బీఆర్ఎస్ లీడర్లు, పేపర్ లీకేజి వల్ల నష్టపోయిన నిరుద్యోగ యువత మీద సానుభూతి చూపించక పోవడం సోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మొత్తం కల్వకుంట్ల కను సన్నలలో నడుస్తుందని విమర్శించారు. తెలంగాణా రాష్ట్రాన్ని సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఎవరు బాగుపడ్డారో ఒక్కసారి ప్రజలు ఆలోచించు కోవాలని అన్నారు. కల్వకుంట్ల కుటుంబ క్యాబినెట్ కవితకు నోటీసులు రాగానే సమావేశమైందని, అంతకుముందు ఎన్నో ప్రజా సమస్యలు పేపరు లీకేజీ, ప్రీతి చనిపోతే, ఆర్మీజవాన్ చనిపోతే కేబినెట్ భేటి జరగదని ఎద్దేవా చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థల వేదింపులతో సాత్విక్ చనిపోయినప్పుడు, వీది కుక్కల దాడిలో పసిపిల్లాడు చనిపోయినప్పుడు స్పందించని క్యాబినెట్ కేసిఆర్ కూతురికి ఈడి నోటీస్ రాగానే కేబినెట్ స్పందించడం ప్రజాపాలనా? లేక కుటుంబ పాలనా? అని నిలదీశారు.

# ఇంటర్నల్ రోడ్లను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తాం

- మంత్రి తలసాని

**సికింద్రాబాద్ మార్చి 20 ( ప్రజామంటలు):** అంతర్గత రహదారులన్నీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం నియోజకవర్గ పరిధిలోని పద్మారావు నగర్ లోని వెంకటాపురం లో రూ.3 8 లక్షల వ్యయంతో ఒకటి, రూ.42 లక్షల వ్యయంతో మరో వీడీసీసీ రోడ్డు నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. స్థానిక పార్క్ లో రూ.5.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. బండ మైసమ్మ నగర్ లోని డీ క్లాస్ లో రూ.28.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న కమ్యునిటీ హాల్ నిర్మాణ పనులను మంత్రి ప్రారంభించారు. స్థానిక బస్తీ ప్రజలకు ఈ కమ్యునిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. తమ బస్తీలో రహదారులను అభివృద్ధి చేయాలని కోరగా, నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాలలో నూతన డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ లను ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ప్రధాన రహదారులే కాకుండా కాలనీలు, బస్తీలలోని అంతర్గత రహదారుల అభివృద్ధి పై కూడా ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ హేమలత, డిప్యూటి కమిషనర్ ముకుంద రెడ్డి, బీఆర్ఎస్ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, జీహెచ్ఎమ్సీ



ఈఈ సుదర్శన్, పద్మారావునగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మామిడి బాల్ రెడ్డి ,బీ.ఆర్.ఎస్. నాయకులు ప్రేమ్ కుమార్, అనిత, నిమ్మ నాగలక్ష్మి, వెంకటరమణ, హరిచారి, ఎల్. వెంకటేషన్ రాజు, అబ్బాస్, ముక్క శ్రీనివాస్, నాగభూషణం, దుర్గా, స్కందగిరి కాలనీ అసోసియేషన్ ప్రెసిడెంట్ భగవాన్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అంబేద్కర్ సంఘం హనుమకొండ జిల్లా ఇన్చార్జిగా మేకల చేరాలు

**ఎల్కతుర్తి మార్చి 20 (ప్రజామంటలు):** ప్రభాతవార్త ఎల్కతుర్తి మండలములోని సూరారం గ్రామానికి చెందిన దళిత నాయకులు మేకల చేరాలను హనుమకొండ జిల్లా ఇన్చార్జిగా ఎన్నిక చేసినట్లు రాష్ట్ర నాయకులు ఓటరాజు లాలయ్యా, జన్ను నరసయ్య తూముల సదానందంలు నియమక పత్రాన్ని చేరాలుకు అందజేసి. ఈ సందర్భంగా మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ఇన్చార్జి మేకల చేరాలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు జిల్లా ఇన్చార్జిగా పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు సంతోషంగా ఉందని




నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రాష్ట్ర నాయకులు ఆదేశాల మేరకు నడుచుకుంటూ అంబేద్కర్ సంఘాలను చైతన్య పరిచి అంబేద్కర్ భావా జాలలను ప్రజల్లో యువకుల్లో తెలియచేస్తూ అభివృద్ధికి తోడ్పడుతానని ఈ సంధర్భంగా మేకల చేరాలు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అంబేద్కర్ సంఘ నాయకులు అంబాల ఆనంద్, ఆర్య రాజు, సుమన్ బొంకురి యాదగిరి, తాళ్లపల్లి ఐలయ్య, తదితరులు చేరారు. ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ఆదిపురుష్ విడుదలకు సన్నాహాలు

## శ్రీరామనవమి రోజు వివరాలు వెల్లడించే ఛాన్స్

బాహుబలి సిరీస్‌తో పాన్ ఇండియా హీరో అయిన ప్రభాస్ ఇప్పుడు చేస్తున్న దాదాపు అన్ని సినిమాలు పాన్ ఇండియా లెవెల్ లోనే రిలీజ్ అవుతున్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్ చేసిన సాహో, రాధే శ్యామ్ సినిమాలు దారుణమైన డిజాస్టర్లుగా నిలిచిన నేపథ్యంలో ఇప్పుడు చేస్తున్న దాదాపు అన్ని సినిమాల మీద ప్రభాస్ ప్రత్యేక దృష్టి సారించాడు. ప్రభాస్ హీరోగా నటిస్తున్న ఆదిపురష్ సినిమా గురించి ఒక ఆసక్తికరమైన వార్త ఇప్పుడు తెరమీదకు వచ్చింది. ప్రభాస్ హీరోగా నటించిన ఆదిపురుష్ జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఏకకాలంలో థియేటర్లలో విడుదల కాబోతోంది. ప్రభాస్ రఘురాముడు పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో సీత పాత్రలో కృతి సనన్ నటిస్తోంది. లక్ష్మణుడి పాత్రలో సన్నీ సింగ్ నటిస్తున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో దేవదత్తా నాగే నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదల కావాల్సి ఉన్న ఈ సినిమా త్రీడి ఇమేజింగ్ కోసం వాయిదా పడిందని ఒక ప్రచారం ఉంది. కానీ చాలా వారాలుగా ఈ సినిమా గురించిన ఒక సాలిడ్ అప్డేట్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు తాజా సమాచారం ఏమిటంటే మార్చి 30న శ్రీరామనవమి సందర్భంగా మేకర్స్ ఒక అప్డేట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైనట్లుగా తెలుస్తోంది. అయితే ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన కూడా వెలువడాల్సి ఉంది. ఈ సినిమాలో రావణాసుడి పాత్రలో సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నారు. ఈ సినిమాని 3డీ ఫార్మాట్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు రంగం



సిద్ధమవుతోంది. నిజానికి ఈ సినిమా మోషన్ గ్రాఫిక్స్ ఆధారంగా రూపొందించారు. గతంలో ఒక టీజర్ విడుదల చేయగా... ఆ టీజర్ మీద పెద్ద ఎత్తున విమర్శల వర్షం కురిసింది. సోషల్ మీడియాలో ఆ టీజర్‌పై ట్రోల్స్ పెద్ద ఎత్తున వచ్చాయి. ఆ తర్వాత దాన్నే త్రీడీ వర్షన్లో చూపిస్తే అద్భుతం అంటూ కొనియాడారు. ఈ నేపథ్యంలో ఆది పురుష్ సినిమాను 3డీ లోనే పెద్ద ఎత్తున విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

# రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల

**ధర్మపురి మార్చి 20 (ప్రజామంటలు):** మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. ఆరెపల్లి నుంచి గంగమ్మ ఆలయం వరకు రూ. 30 లక్షలు, బోదరినక్కలచెరువు గూడెం నుంచి పీడబ్ల్యూడీ రోడ్డు వరకు రూ.1.60 కోట్లు, పీడబ్ల్యూడీ నుంచి దోనూరు ఎస్టీ కాలనీ వరకు రూ.75 లక్షలు, కమలాపూర్ నుంచి బందంమాటు వరకు రూ. 1.10కోట్లు, రాయపట్నం నుంచి పెద్దయ్య గుట్ట వరకు రూ.30 లక్షలు, రాజారం ఆర్అండ్ బీ రోడ్డు నుంచి కొసునూరుపల్లె మీదుగా బోయవాడ వరకు రూ.3 కోట్లతో పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ కు ధర్మపురి గ్రామాల ప్రజలు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు సొల్ల భీమయ్య, ధర్మపురి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, గ్రామాల సర్పంచ్ లు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నాని దసరా విడుదలకు రంగం సిద్ధం

## పాన ఇండియా సినిమా కావడంతో భారీగా ప్రమోషన్స్

నాచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న మొట్టమొదటి పాన్ ఇండియా మూవీ దసరా. సుకుమార్ శిష్యుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా త్వరలోనే తెలుగు తమిళ కన్నడ మలయాళ హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతోంది. నాని పూర్తి స్థాయి డీ గ్లామర్ రోల్‌లోనటించడం.. సినిమా నుంచి విడుదలైన పాటలు టీజర్ ట్రైలర్ సినిమా మీద ఒక్కసారిగా అంచనాలు పెంచేశాయి. ఈ సినిమాని కేవలం తెలుగులోనే కాదు ఇతర భాషల్లో కూడా పెద్ద ఎత్తున ప్రమోట్ చేసే పనిలో పడ్డారు. సాధారణంగా ఇతర హీరోలు ముఖ్యమైన నగరాల్లో మాత్రమే సినిమాని ప్రమోట్ చేస్తూ ఉంటే నాని మాత్రం దాదాపుగా చాలా ప్రాంతాలను కవర్ చేసే ప్రయత్నం చేశాడు. ఇప్పుడు తెలుగు మీద దృష్టి పెట్టి తెలుగులో కూడా ప్రమోట్ చేస్తున్నారు. కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమా మీద తెలుగులో భారీగా అంచనాలు ఏర్పడ్డయ్యాయి. ఇతర భాషల్లో మాత్రం తెలుగులో ఏర్పడిన మేర అంచనాలు ఏర్పడలేదని అంటున్నారు. ప్రమోషన్స్ చేస్తున్నా కానీ ఎందుకో ఈ సినిమా ఆయా భాషల్లోని జనాల్లోకి బాగా వెళ్లడం లేదు. అందుకే మిగిలిన భాషల్లో ఈ సినిమా ప్రమోషన్స్‌ను ఇంకా బలంగా చేయాలని దసరా టీం నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఈ సినిమాకి ఆర్య 2 కథ దగ్గరగా ఉందని ఆర్య 2 లో ఎలా అయితే ఇద్దరు స్నేహితులు ఒకే అమ్మాయిని ప్రేమిస్తారో ఈ సినిమాలో కూడా అదే విధంగా ఇద్దరు స్నేహితులు ఒకే అమ్మాయిని ప్రేమిస్తారని అంటున్నారు. నాని కెరియర్ లోనే అత్యధిక బడ్జెట్ తో ఈమూవీని శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై సుధాకర్ చేరుకూరి భారీ వ్యయంతో నిర్మించగా చాలాకాలం తర్వాత తెలుగులో సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందించారు. ఈ మూవీని 30న భారీ స్థాయిలో అత్యధిక థియేటర్స్ లో విడుదల చేసేందుకు సినిమా యూనిట్ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది ఈలోపుని మిగతా రాష్ట్రాల్లో కూడా మరింత ప్రమోట్ చేయాలని భావిస్తోంది.

# అఖిల్ ఏజెంట్ ప్రీ రిలీజ్ వేడుక

## అతిథులుగా రానున్న ఎన్టీఆర్, రామ్‌చరణ్‌లు

ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్, ఎన్టీఆర్ కలిసి మరోసారి ఒకే స్టేజ్‌పై కనిపించబోతున్నట్లుగా వార్తలు వినవస్తున్నాయి. అక్కినేని హీరో కోసం త్వరలో ఎన్టీఆర్-చరణ్ ఒకే స్టేజ్‌పై కనిపించబోతున్నారని తెలుస్తోంది. అఖిల్ అక్కినేని హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'ఏజెంట్' పాన్ ఇండియా సినిమాగా.. అఖిల్ అక్కినేని కెరీర్‌లోని హయ్యస్ట్ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 28న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా జరగనున్న ప్రీ రిలీజ్ వేడుకకు రామ్ చరణ్, ఎన్టీఆర్‌లను ముఖ్య అతిథులుగా తీసుకువచ్చేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఇందుకోసం కింగ్ నాగార్జున కూడా ఇప్పటికే ఇద్దరినీ సంప్రదించినట్లుగానూ, వారిద్దరూ అందుకు ఓకే



చెప్పినట్లుగా టాక్ నడుస్తుంది. దీంతో 'ఏజెంట్' మూవీ ప్రీ రిలీజ్ వేడుకకు విశిష్టత సంతరించుకుంది. అంతేకాదు, ఈ వేదికపై 'ఆర్ఆర్ఆర్' హీరోలని ఘనంగా సన్మానించేందుకు 'ఏజెంట్' మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం. అయితే ఈ విషయంపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'ఏజెంట్' విషయానికి వస్తే.. ఈ చిత్రానికి కథను వక్కంతం వంశీ అందించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్ 2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్న ఈ చిత్రానికి జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా, అవినాష్ కొల్లా ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. హిప్ హాప్ తమిళ సంగీతాన్ని అందించారు. యూనిక్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించగా.. మలయాళ సూపర్ స్టార్ మమ్ముట్టి ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న భారీ స్థాయిలో చిత్రాన్ని విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# నాగబాబు కూతురు నీహారిక వివాహంపై ర్యూమర్లు

## సంసారం చక్కదిద్దే పనిలో మెగాస్టార్ చిరు

మెగాస్టార్ చిరంజీవి తమ్ముడు నాగబాబు కూతురు నిహారిక కొణిదెల ఇప్పుడు వార్తల్లో వైరల్ గా మారారు. నిహారిక వివాహం గురించిన వార్తలు ఇప్పుడు విపరీతంగగా ప్రచారం అవుతున్నాయి. ఆమె తన భర్తతో దూరంగా ఉంటున్నారని, వారిద్దరి మధ్యచెండిందనే ప్రచారం సాగుతోంది. మెగా ఫామిలీకి సంబంధించి ఎంటువంటి సంఘటన జరిగినా ముందుగా స్పందించే నాగబాబు తన కూతురు వివాహ విషయంలో ఇన్ని వార్తలు వస్తున్నా ఎక్కడా ఒక ప్రకటన కూడా చెయ్యలేదు. నిహారిక కొణిదెల,చైతన్య జొన్నలగడ్డల వివాహం డిసెంబర్ 9, 2020 న అట్టహాసంగా ఉదయపూర్ లో జరిగింది. వివాహానికి ముందు, నాగబాబు కూడా తన అల్లుడు గురించి చాలా గొప్పగా మాట్లాడేడు. తనకు ఎలాంటి అల్లుడు కావాలని అనుకున్నాడో అలంటి లక్షణాలున్న మంచి అల్లుడు దొరికినట్టు నాగబాబు చెప్పాడు. అయితే మరి ఇప్పుడు ఏమయిదో తెలియదు కానీ, చైతన్య జొన్నలగడ్డ తన ఇన్ స్టాగ్రామ్ నుండి నిహారిక వున్న ఫోటోస్ అన్నీ తొలగించాడు. అలాగే నిహారికని ఫాలో అవటం కూడా మానేసాడు. ఈమధ్య సెలబ్రిటీలు విడిపోతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇప్పుడు ఇక్కడ ఇంకో ఆసక్తికర విషయం ఏంటి అంటే, నిహారిక తన సాంఘీక మాధ్యమం లో చైతన్యతో వున్న ఫోటోస్ అలానే ఉంచింది. డిలీట్ చెయ్యలేదు. ఇద్దరి మధ్య ఏమయి ఉంటుంది అనే విషయం మీదే ఎక్కువ చర్చ జరుగుతోంది.తాజా సమాచారం ప్రకారం నాగబాబు అన్నయ్య చిరంజీవి చైతన్య కుటుంబంతో మాట్లాడతారని కూడా అంటున్నారు. మెగా కుటుంబంలో మరో అమ్మాయి వివాహ విషయం గురించి వార్తల్లో ఉండటం చిరంజీవి చాలా బాధ పడినట్టు తెలిసింది. అసలు ఏమైంది, ఎందుకు ఇద్దరి మధ్య వివాదాలు వచ్చాయి అని చిరంజీవి ఆరా తీసినట్టుగా కూడా తెలిసింది. రానున్న రోజుల్లో దీనికి శుభం కార్డు పడే అవకాశం కూడా వుంది అని అంటున్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com